మెహర్ క్లాత్ షాప్
బెరికిన్, ఒకాన్, పులన్, కంచి, ధర్మవరం, కాశ్మీర్, బెనారస్, ఫారన్ రకములు పట్టు బోరెలకు పేరొందిన,
మెయిన్ రోడ్డు, గవర్నరుపేట, విజయవాడ-2. మాకేటి రామమోహనరావుకు

VISALAANDHRA, VIJAYAWADA-4. Phone : 376 • • • Regd No. H- 203

విశాలాంధ్ర

సంపుటి 14 సంచిక 116] విజయవాడ • 10-7-1964 శుక్రవారం [6 పేజీలు 7 న. పై.

3 కోట్ల పౌనుల పొగాకు నిల్వలతో సగం పైగ కొనటానికి సోషలిస్టు దేశాల సంసిద్ధత

గుంటూరుసదస్సులో ఉపమంత్రి శ్రీ రామస్వామివెల్లడి

2 వేల మంది ప్రతినిధులతో ఉత్సాహపూరిత వాతావరణంలో కేంద్ర మంత్రి శ్రీ రఘురామయ్య అధ్యక్షతన సభ ప్రారంభం

(విశాలాంధ్ర ప్రత్యేక విలేకరి)

గుంటూరు, జూలై 9

దేశం మొత్తంమీద ఈనాడున్న 3 కోట్ల పౌనుల పొగాకు నిల్వలోను సగానికి పైగా సోవియట్ యూనియన్, తూర్పు యూరప్ దేశాలుఖరీదుచేసే అవకాశంకలదు కనుక, రైతులుఆందోళన చెందనవసరంలేదనికేంద్ర వాణిజ్యశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ఎస్ వి. రామస్వామి నేడిక్కడ పొగాకు సదస్సును ప్రారంభిస్తూ చెప్పారు

ఈ పొగాకు సదస్సుకు కేంద్ర డాక్టర్ కె. యల్ రావు, ప్లానింగ్‌కమిషన్ సభ్యుడు శ్రీ శ్రీనివాసరావు మున్న గు నధ్యక్షులు పంపిన శుభసందేశాలను శ్రీ నాంగ నరసింహారావుగారు సదస్సులో చదివారు.

అంతకుముందు అహ్వాన సంఘ అధ్యక్షులు శ్రీ జి. నరహరిగారుస్వాగతోపన్యాసంచదివారు (ఈ పొగాకుసన్నాహ పాఠాన్నివిశాలాంధ్ర పొగాకు సదస్సు ప్రత్యేకసంచికలో నిన్ననే ప్రకటించాము- సం)

సదస్సుకుఅధ్యక్షతవహించిన కేంద్రసహాయ శాఖమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య మాట్లాడుతూ, కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ఇండోనేషియా బయలుదేరబోయేముందు తనతో మాట్లాడుతూ, పొగాకు రైతులు, వ్యాపారుల సమస్యలవల్ల తనకుప్రత్యేక శ్రద్ధాసక్తులు కలవని, వాటిపరిష్కారానికి తన కార్యకర్తలా కృషిచేస్తానని, తాను విషయాన్ని పొగాకు ఉత్పత్తిదారుల సదస్సులో ప్రకటించమని కోరినట్లు చెప్పారు.

అలాగే కేంద్ర ఆహార, వ్యవసాయశాఖ మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం పొగాకు ఉత్పత్తిదారులతోపాటు తానుకూడా పొగాకు పరిశ్రమ ఎదుర్కొంటున్న చిక్కులు చూసి అందోళన చెందుతున్నట్లు సదస్సులో తెలుప వలసిందిగా తనను కోరారని శ్రీ రఘురామయ్య గారు చెప్పారు.

(శ్రీ రఘురామయ్యగారి అధ్యక్షోపన్యాసం పాఠాన్నికూడా 'విశాలాంధ్ర' ప్రత్యేక సంచికలో బంధంలో నిన్ననే ప్రకటించాం. —సం.)

పొగాకు పరిశ్రమలో చిక్కులకు కారణాలు

సదస్సును ప్రారంభిస్తూ, కేంద్ర వాణిజ్యశాఖ ఉపమంత్రి శ్రీ ఎస్ వి. రామస్వామిగారు చేసిన ప్రసంగంలో, తూనాడు పొగాకు పరిశ్రమలో ఏర్పడిన చిక్కులకు గల కారణాలను వివరించారు.

ప్రపంచం మొత్తంమీద పొగాకు ఉత్పత్తి 20 శాతం అధికమైందని, పొగాకుధాగుడు వల్ల క్యాన్సర్ వాధి వచ్చే అవకాశం వున్నట్లు అమెరికాలో పైత్యులు ప్రచారం చేస్తున్నందు వల్ల, ఇటీవలముందు హైగ్రేడ్స్ పొగాకును మనదేశంలో అరీదు చేసే బ్రిటను ఇప్పుడు లోగ్రేడ్స్ మీడియమ్ గ్రేడ్స్ పొగాకు మాత్రమే అరీదు చేస్తున్నందున మనదేశంలో తూనాడు పొగాకు నిల్వలు పేరుకు పోయాయని ఆయన పేర్కొన్నారు.

కేవలం వ్యాపారం ద్వారానే అభివృద్ధి చెందిన బ్రిటను, పొగాకువిషయంలో వ్యాపార మన స్తత్వాన్నే ప్రదర్శిస్తున్నదని, అందుకు మనముఆశ్చర్యపడవలసిన పనిలేదనిఅన్నారు.

ఇంతవరకు బ్రిటన్ మనదేశంలో అరీదు చేసిన పొగాకును ఏగరెట్లలో "బ్లెండర్" గా ఉపయోగిస్తూవచ్చిందనీ, ఇప్పుడు మనదేశపు పొగాకును "ఫిల్లర్"గా మాత్రమే వాడుతున్నదనీ రొడీషియా, కెనడాలాంటి తటస్థ దేశాలలో కొత్తగా పండించబడుతున్న నాణ్యమైన పొగాకు బ్రిటనుకు లభ్యమవుతు డడమే దానికి కారణమనీ శ్రీ రామస్వామి గారు వివరించారు.

మనదేశంనుంచి మేలురకం పొగాకును అరీదు చేయటం బ్రిటన్ విరమి డటంతో దాని ప్రభావం మన ఆర్థిక వ్యవస్థపై పడుతున్నదని ఆయన అన్నారు.

సోషలిస్టు దేశాలలో మంచి మార్కెట్టు

ఇప్పుడు దేశంలో పేరుకుపోయిఉన్నమూడు మూడు కోట్ల పౌనుల పొగాకు నిల్వలలోను ఇరుదుమిచు కోటీ15లక్షల పౌనులపొగాకును సోషలిస్టు దేశాలైన రష్యా పోలండ్, హంగ్రీ, చెకోస్లావియా, యుగోస్లావియా, బెల్జియం దేశాలు అరీదు చేయడానికి అవకాశాలు కలవు, కనుక రైతులు అనవసరంగా ఆందోళన చెందవలసిన పనిలేదని ఆయన అన్నారు.

సోషలిస్టు దేశాలు కొనగా మిగిలిన పొగాకు నిల్వల ఎక్కువగా ప్రభుత్వం డిమాండ్‌ను బట్టి నిల్వరూపంగా వ్యవహరిస్తుందని, అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు తీసుకుంటుందని ఆయన తెలిపారు.

ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం తూర్పు యూరప్ దేశాల మార్కెట్టులో పొగాకు వ్యాపారికిగల అవకాశాలను ఎరిగేలిచడానికి ఒక ప్రతినిధి వర్గాన్ని, ఆఫ్రికా దేశాలలో మార్కెటింగు అవకాశాలను పరిశీలించడానికి మరొక ప్రతినిధి వర్గాన్ని పంపుతున్నట్లు శ్రీ రామస్వామి తెలియజేశారు.

సోషలిస్టుదేశాల సహకారానికి కృతజ్ఞత

సోషలిస్టు దేశాలతో భారత దేశానికి అత్యంత స్నేహసంబంధాలు పెంపొందుతున్నవని, అదేశాలు మనదేశంనుంచి పొగాకుఖరీదు చేసి, అందుకు మారుగా మనకు యంత్రాలు సరఫరా చేస్తున్నవని, ఆ విధంగా మన పారిశ్రామికాభివృద్ధికి తోడ్పడుతున్న సోషలిస్టు దేశాలకు తాను కృతజ్ఞత తెలుపుతున్నానని శ్రీ రామస్వామిగారు అన్నారు.

"నాణ్యమే ప్రాణం"గా ఎంచుకొంటూ పొగాకు రైతులు, వ్యాపారులు వ్యవహరించాలని కేంద్ర వాణిజ్య ఉపమంత్రి విజ్ఞప్తిచేశారు

నాణ్యత విషయంలోను, గ్రేడింగ్ విషయంలోను వ్యాపారులు మోసం చేయకూడదని, అలా చేయడమంటే దేశానికి అగౌరవం, అప్రతిష్ఠ తేవటమే కాగలదని ఆయన వ్యాపారులను హెచ్చరించారు.

వ్యాపారంలో దేశభక్తిని ప్రదర్శించాలని, వ్యాపార ధర్మంకూడా అదేనని శ్రీ రామస్వామి ఉద్బోధించారు.

ఏమైనప్పటికీ రైతులు నాణ్యమైన పొగాకును ఎండించడానికి కార్యకర్తలాఎయత్నించాలని ఆయన పొగాకు రైతులకు విజ్ఞప్తిచేస్తూ

(మిగతా 5 పేజీ)

మలేషియాకు ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాల మద్దతు

కామన్వెల్తు ప్రధానుల చర్చలలో వెల్లడి

లండన్, జూలై 8

ఇండోనేషియాకు వ్యతిరేకంగా మలేషియాను గట్టిగా బలపరచడానికి కామన్వెల్తు ప్రధానుల సమావేశంలో ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాలు తమసంసిద్ధతను వెల్లడించినట్లు అధికారవర్గాలద్వారా తెలుస్తున్నది

నేడిక్కడ ప్రారంభమయిన కామన్వెల్తు ప్రధానుల సమావేశ విశేషాలలో ఇది ఒకటి.

సమావేశానికి అధ్యక్షతవహిస్తున్న బ్రిటిష్ ప్రధాని హరోల్డ్ విల్సన్ ప్రపంచ రాజకీయ పరిస్థితిని గురించి, ప్రాక్ పశ్చిమ దేశాల మధ్య సంబంధాలను [illegible] ఉద్రిక్తతలనూ గురించి [illegible] చర్చను ప్రారంభించారు.

మలేషియామఎదుర్కొంటూనేఉన్న ఇండోనేషియా వైఖరిపట్ల ఏర్పడే పరిస్థితులను గురించి, వచ్చే ఎరిణామాలను గురించి మలేషియా ప్రధాని టుంకు అబ్దుల్‌రహ్మాన్ ఒక ప్రకటన చేశారు. "అగ్నేయాసియాలో చైనా విస్తరణ కాంక్ష"ను గురించి కూడా ఆయన వివరించినట్లు తెలుస్తున్నది.

మలేషియాకున్నసైనిక,ఆర్థికశక్తినిగురించి, ఇండోనేషియా వైఖరిపట్ల తమ శేర్కరుతున్న కష్ట నష్టాలను గురించి ఆయన వివరించారట.

రహ్మాన్ మాట్లాడిన తర్వాత ఆస్ట్రేలియా ప్రధాని రాబర్ట్ మెండీస్, న్యూజిలాండ్ ప్రధాని కీత్ హోల్యోక్ ప్రసంగిస్తూ, మలేషియాకు తమ పూర్తి మద్దతు వుంటుందని చెప్పారు.

అణ్వస్త్ర పరీక్షల పాక్షిక నిషేధ ఒప్పందంపై గత ఆగస్టులో సంతకాలు జరిగిన తదాదిగా ప్రాక్ - పశ్చిమదేశాలమధ్య ఉద్రిక్తత కొంత పరిమితమైనదని బ్రిటిష్ ప్రధాని వివరించారు.

"చైనా - రష్యాల మధ్యగల సిద్ధాంత విభేదాలు చాల లోతయినవని అన్నారు

ఆఫ్రికాపై కమ్యూనిస్టు ప్రభావం పెరుగుతున్నదనీ దానిని అరికట్టడం ప్రధానమైన, క్లిష్టమైన సమస్య అని అన్నారు.

జెనీవా నిరాయుధీకరణ సంప్రదింపులను గురించి కూడా ఆయన వివరించారు.

కీన్యా ప్రధాని జోమోకెన్యట్టా ప్రసంగిస్తూ దక్షిణ రొడీషియా రాజ్యాంగ సమస్యను లేవనెత్తారు.

దక్షిణాఫ్రికా జాతి వివక్ష విధానాన్ని, అక్కడి పరిస్థితిని గురించి కెన్యట్టా ప్రస్తావించి ఈ సమస్యపట్ల కామన్వెల్తు దైనరి ఏమిటో స్పష్టం చేయాలని అన్నట్లు మిగతా ప్రతినిధులు తెలిపారు.

ఈ సమస్యపై ఎక్కువ బక్కర, వాస్తవ పరిస్థితిని గమనించడం అవసరం అన్నారు.

ఆఫ్రికా పరిస్థితిని గురించి ఆయన ఎవరికి చుకూ ఇ కా వలసపాలన క్రింద మగ్గుతున్న దేశాలను గురించి చెప్పారు.

సైప్రస్ పరిస్థితిని, ఆ దేశ విదేశాంగ మంత్రి సమావేశానికి ఎరుకన్పించారు.

సైప్రస్ రాజకీయపరిస్థితిపై జరిగే ఈ చర్చలు రేపు కూడా జరగనున్నవి.

ఆ తర్వాత దక్షిణ రొడీషియా, ఇతర వలసల సమస్యలు, జాతి వివక్ష సమస్యలను గురించి చర్చలు ప్రారంభమవుతాయి.

అయూబ్‌ఖాన్ ప్రసంగం

అయూబ్‌ఖాన్ మాట్లాడుతూ సైప్రస్‌తో యుద్ధం చేయాలనే దృష్టితో టర్కీ ఆలోచించ లేదనీ, సైప్రస్ సమస్య పరిష్కారానికి మార్గం కోసమేనని పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ అన్నారు.

సైప్రస్ విదేశాంగ మంత్రి మాట్లాడిన తర్వాత అయూబ్ ఈ వ్యాఖ్య చేశారు.

ప్రత్యేక రైల్వేమండలంపై కేంద్రరాష్ట్ర ఉద్యోగుల చర్చలు

హైదరాబాద్, జూలై 9

నిజామాబాద్ కేంద్రంగా ప్రత్యేక రైల్వే మండలం ఏర్పాటును గురించి కేంద్రంనుండి వచ్చిన ప్రతినిధులు నేడు రాష్ట్రప్రభుత్వ ప్రతినిధులతో చర్చలు జరిపారు

ఈ చర్చలు పరస్పరాభిప్రాయాలను తెల్సుకొనేవిగానే వున్నట్లు తెలుస్తున్నది.

కేంద్రం నుండి వచ్చిన ప్రతినిధివర్గంలో రైల్వేమంత్రిత్వశాఖ ఉన్నతోద్యోగులు, రైల్వే బోర్డు ప్రతినిధులు వున్నారు.

ప్రత్యేక రైల్వేమండలం ఏర్పాటుకు 300 ఎకరాల భూమి, కొన్ని భవనాలు, వీటిపట్లయి అవసరమని కేంద్ర ప్రతినిధులు కోరగా, అందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించినట్లు తెలుస్తున్నది. (పి. పి.)

ఆంధ్ర మున్సిపాలిటీల బిల్లుపై క్లాజువారీ చర్చ

8 క్లాజులపై చర్చ పూర్తి

హైదరాబాదు, జూలై 7

ఆంధ్ర మున్సిపాలిటీల బిల్లులోని 8 క్లాజులపై రాష్ట్ర శాసనసభలో నేడు చర్చ పూర్తయ్యింది. 7 క్లాజులను సభ ఆమోదించగా 8వ క్లాజుపై తుదినిర్ణయాన్ని వాయిదా వేశారు.

ప్రతిపక్షపక్షాలు ప్రతిపాదించిన సవరణలలో అత్యధికంగా వీగిపోగా కొన్నింటికి ఆమోదం లభించింది.

ఎంతమంది జనాభాకు ఒక్కొక్కసభ్యుడు ప్రాతినిధ్యం వహించాలనే క్లాజుపై విస్తృతం జరగలేదు.

కొత్తగా ఏర్పడే మున్సిపాలిటీలకు నియమించే ప్రత్యేకాధికారి ఒకే మున్సిపాలిటీలో ఎంతకాలం వుండాలో ప్రభుత్వం రూపొందించిన బిల్లులో పేర్కొనలేదు. ప్రత్యేకాధికారి ఒక సంవత్సరంకంటే ఎక్కువ ఒకే మునిసిపాలిటీలో ఉండరాదని ప్రతిపక్ష పక్షాలు సూచించిన సవరణకు ఆమోదం లభించింది

మిగతా సవరణలు వీగిపోయాయి. వీగిపోయిన సవరణలు ఇవి:

షెడ్యూలు కులాలకు, తెగలకు నిర్దిష్టమైన ప్రాతినిధ్యం వుండాలి.

వార్డుల విభజన పంచాయతీల మాదిరిగానే జరగాలి.

మున్సిపల్ కౌన్సిళ్ళలో కనీసం స్త్రీలకు ప్రాతినిధ్యం ఉండాలి.

హైకోర్టు నిర్ణయంపై చర్చకు అనుమతించమని వావిలాల విజ్ఞప్తి

హైదరాబాద్, జూలై 9

ఇటీవల జరిగిన పంచాయతీ సమితుల పునర్విభజన చట్టసమ్మతం కాదని హైకోర్టు యిచ్చిన తీర్పు దృష్ట్యా, ఆ విషయమై చర్చకు అనుమతించాలని వావిలాల గోపాలకృష్ణయ్య తరఫున శాసనసభలో నేడు స్పీకరును కోరారు.

95 వ నిబంధన క్రింద 2 గంటలు చర్చకు అనుమతించాలని వారు కోరారు.

సభ్యుల ప్రతిపాదనను ముఖ్యమంత్రికి పంపానని, ఆయన దగ్గరనుండి సమాధానం రావటం లోపే తన నిర్ణయాన్ని ప్రకటిస్తానని స్పీకర్ చెప్పారు.

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి సమావేశం

హైదరాబాదులో 14వ తేదీనుంచి పారంభం

హైదరాబాద్ జూలై 9

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖరరెడ్డి ఇలా వ్రాస్తున్నారు:

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి సమావేశం ఈ నెల 14 వ తేది నుంచి 17 వరకు హైదరాబాదులో జరుగుతుంది.

కార్యవర్గ సమావేశం 13 వ తేదీ ఉదయాన, కార్యదర్శి వర్గ సమావేశం 12 తేదీ ఉదయాన ప్రారంభ మవుతాయి పత్యేలంతా సకాలంలో రా ప్రార్థన.

కాశ్మీర్‌లో సుపరిపాలన

ప్రధానాదిక్ దీక్ష

శ్రీనగర్, జూలై 9

కాశ్మీర్‌లో పవిత్రమైన, సత్పరిపాలనను నెలకొల్పటం చేయడానికి తన ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తున్నదని, రాష్ట్ర ప్రధాని శ్రీ జి. యం. సాదిక్ నిన్న ఇక్కడ వాణిజ్యమండలి సభలో చెప్పారు.

రాష్ట్రపరిక్షేమాభివృద్ధివల్ల గూడా వెనుకబడిన ప్రజల జీవనస్థాయిని పెంచుతుందనీ, విపరీత యాంత్రిక పరిశ్రమ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో ముఖ్యమే అయినా, ఆర్థికాభివృద్ధి పాదనకు అడ్డుకట్టే పరిపోదని ఆయన అన్నారు.

రాష్ట్రంలో హెచ్చు భాగం పర్వతప్రాంతం కావడంవల్ల పడుకు రవాణా దాక్షిణ్యం చాలా హెచ్చునీ, అందువల్ల ధరలుకూడా విపరీతంగా వుంటున్నవనీ రవాణా మార్గాలను అభివృద్ధి పర్చడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఆయన చెప్పారు.



విశాలాంధ్ర

పంచాయతీ సమితులు - హైకోర్టు తీర్పు

పాలకపార్టీ ప్రయోజనాలనే ప్రధానంగా ఎంచి ప్రభుత్వం ఎలా న్యాయశాస్త్ర విరుద్ధంగా వ్యవహరిస్తోందో పంచాయతీ సమితుల పునర్విభజనకు సంబంధించి హైకోర్టు యిచ్చిన తీర్పు మరోసారి చాటి చెబుతోంది.

ఇటీవల బస్సురూట్ల విషయంలో సుప్రీంకోర్టు యిచ్చిన తీర్పు, దానిపై మాజీముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి యిచ్చిన రాజీనామా ఇంకా మన స్మృతిపథంనుంచి మాసిపోలేదు. మరికొంచెం వెనక్కివెళ్ళితే న్యాయస్థానాలు ఆక్షేపించిన ప్రభుత్వ చర్యలూ, మంత్రుల రాజీనామాలూ, కొన్ని సందర్భాల్లో రాజీనామా లివ్వకుండానే చేసిన బదలాయింపులూ ఎన్నో గుర్తుకు వస్తాయి

వీటివల్ల పరిపాలనా పద్ధతులకూ - న్యాయశాస్త్రానికీ పడ్డ గల వైరుధ్యమే కాక ఎదే పదే పాలకపార్టీ ప్రయోజనాలకూ - ప్రజా ప్రయోజనాలకూ మధ్య ఏర్పడుతున్న వైరుధ్యంకూడా వెల్లడవుతున్నది

న్యాయశాస్త్రవిరుద్ధమైనఇటువంటి చర్యలు యాదృచ్ఛికమనో, పొరబాటనో తేలిగ్గా తోసివేయడానికి వీల్లేదు.

నిజంచెప్పాలంటే, ప్రజాస్వామ్య సూత్రాలను-విధానాలను కాలదన్ని పార్టీ ప్రయోజనాలే పరమలక్ష్యంగా వ్యవహరించడం కాంగ్రెసు ప్రభుత్వాలకువెన్నతో పెట్టిన విద్య

తతిమ్మా సంగతులలా ఉంచి పంచాయతీసమితుల పుట్టుపూర్వోత్తరాలూ, అంతకు ముందున్న జిల్లా బోర్డుల చరిత్రా తిరగవేసి చూచినప్పుడు ఇది ఎవరికైనా స్పష్టంగా కనబడే విషయం కాంగ్రెసు పార్టీకి ప్రాబల్యం తగ్గుతోందను కోగానే జిల్లాబోర్డుల్నిరద్దుచేసి, కొన్నేళ్లపాటు స్పెషలాఫీసర్ల హయాంఏర్పర్చారు ఇదిగో అదిగో అంటూ కాలయాపన చేసి, ఎట్టకేలకు వాటి స్థానే పరిషత్తులూ, సమితులూ స్థాపించారు. ఈ పరిషత్తులు, సమితులు కూడా అన్నీ తమ పార్టీకే వశం కావాలని వారి దురాశ అందుకోసం ప్రత్యక్ష ఎన్నికలకు స్వస్తిచెప్పి అనేక తప్పుడు పద్ధతులపలంబిస్తూ ప్రజాస్వామ్యాన్నేఖూనీచేస్తున్నారు' ఈ ప్రయత్నంలో ఏకొన్నిసమితులు చేయిజారినా పాలకపార్టీకి నిద్ర పట్టడంలేదు తత్ఫలితంగానే సమితుల్ని పునర్విభజన చేశారు

ఎరిపాలనా సౌలభ్యమనీ, ప్రజలకు సమీపమనీ పైకి సంగతాలు చెప్పినా ఈ పునర్విభజనలో అమూలాగ్రం పార్టీప్రయోజనం తప్ప వాటివలన ఇంకొకటేదీలేదు

జిల్లా పరిషత్తులు—పంచాయతీ సమితుల చట్టంలో నిర్దేశించిన ప్రకారం సమితుల నేర్పర్చి, వాటిలో పలానా గ్రామాలుండాలని నిర్ధరించిన తర్వాత, చట్టంతో ప్రసక్తి లేకుండా, ప్రభుత్వం తన చిత్తం వచ్చినట్లు వాటిని మారుస్తూ ఉండవచ్చునా అనేది ఇప్పుడు హైకోర్టు ముందుకు వచ్చిన సమస్య చట్టరీత్యా ఏర్పడ్డ సమితులను కార్యనిర్వాహకవర్గద్వారా ప్రభుత్వం రద్దు చేయడానికి వీల్లేదని, అది చెల్లదని హైకోర్టు తీర్పు చెప్పింది.

ఇదివరకు మన రాష్ట్రంలో 448 సమితులున్నాయి ఈ సంవత్సరం మే 15 వ తేదీన ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వుప్రకారం పునర్నిర్మాణమైన సమితులు 321. అనగా 127 పాతసమితులు రద్దయినవన్నమాట ఇప్పుడు హైకోర్టుయిచ్చిన తీర్పు దృష్ట్యా పాతవన్నీ యథాతథంగా ఉండాలి అవగా ఇటీవల జరిగిన సమితిఎన్నిక లన్నీరద్దు కావాలన్నమాట కొంతమంది న్యాయశాస్త్రవేత్తల అభిప్రాయం ప్రకారం, హైకోర్టు తీర్పుదృష్ట్యా 15 వేల పంచాయతీవార్డుల ఎన్నికలు కూడా రద్దుకావచ్చునని తెలుస్తోంది.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి పత్రికావిలేకరులతోచెప్పినదాన్నిబట్టి చూస్తే, ప్రస్తుతం శాసనసభ చర్చిస్తున్న జిల్లా పరిషత్తులు - పంచాయతీ సమితుల చట్టంలో ఇందుకవసరమైన సవరణలు తెచ్చి, పునర్నిర్మాణమైన సమితులన్నిటినీ యదాతథంగా ఉంచే ప్రయత్నం ఒకటి జరుగుతున్నట్లు కనబడుతోంది. హైకోర్టు తీర్పు దృష్ట్యా ఏర్పడే బాధక బాధకాలన్నిటినీ ప్రభుత్వ న్యాయశాఖ పరిశీలిస్తున్నట్లుకూడా వార్తలుతెలుపుతున్నాయి

ప్రభుత్వం ఏ నిర్ణయమైనా చేయవచ్చునాక! న్యాయశాస్త్రరీత్యా ఏర్పడ్డ సాంకేతిక లోపాలను పైపై పూతలతో దిద్దుకోడానికే ప్రయత్నిస్తుందా? లేక సమితుల పునర్విభజన వెనుక ఉన్న పార్టీ ప్రయోజనాలకు స్వస్తిచెబుతుందా అనేదే చూడవలసిన హంశం.

జిల్లా పరిషత్ ఎన్నికలు వాయిదా?

హైదరాబాద్, జూలై 9

జూలై 29వ తేదీన 20 జిల్లాలలో జరగవలసి ఉన్న జిల్లా పరిషత్తుల ఎన్నికలను వాయిదా వేస్తున్నట్లు, అవి ఆగస్టు మధ్యభాగంలో జరగవచ్చునని అధికారరీత్యా తెలుస్తున్నది

ఆంధ్రప్రదేశ్ పంచాయతీ సమితుల, జిల్లా పరిషత్తుల బిల్లు ఉభయ సభల ఆమోదం పొంది, దానిపై గవర్నరు ఆమోదముద్ర పడ్డదానికి ఈ నెలాఖరు వరకు పట్టవచ్చునని అందుచేత ఆ బిల్లు కానూనై ఈ నెలాఖరులో అమలులోకి వస్తున్నందని తెలుస్తున్నది. అందువలన జిల్లాపరిషత్ ఎన్నికలు ఆగస్టు కు వాయిదా పడవచ్చునమకుంటున్నారు.

ఆహార సమస్యపై పెద్ద ఆందోళన

సంభవమని ప్రభుత్వానికి యన్.యం.జోషి హెచ్చరిక

లక్నో, జూలై 9

ఆహారధాన్యాల ధరల పెరుగుదలను అదుపులో పెట్టేందుకు ప్రభుత్వాలు తీక్షణ చర్యలు తీసుకోకపోతే దేశమంతటా పెద్ద పెట్టున ఆందోళన చెలరేగి తీరుతుందని, సంయుక్త సోషలిస్టుపార్టీ అధ్యక్షులు నిన్న ఇక్కడ హెచ్చరించారు

అలాంటి ఆందోళన పెల్లుకు ఏర్పడినప్పుడు తమపార్టీ సాధ్యమైనంతగా ఊరుకోజాలదనీ, ఆ ఉద్యమానికి ప్రజాస్వామ్య పద్ధతుల్లో నాయకత్వం వహించి తీరుతుందని ఆయన చెప్పారు.

ఆహార ధాన్యాలకు ధరలు నిర్ణయించాలనీ, ఎగుమతులు నిషేధించాలనీ ఆయన అన్నారు.

ఈ సమస్యపై సంయుక్త సోషలిస్టుపార్టీ జనసంఘ్, కమ్యూనిస్టుపార్టీలతో ఐక్య సంఘటన యేర్పాటుకు సమ్మతించుతుందా అని ఒక విలేకరి ఆయనను ప్రశ్నించాడు. "అది సంభవమనిపించితే తప్పేలేదు" అని ఆయన ఈ ప్రశ్నకు సమాధానమిచ్చారు.

అవినీతి

అవినీతి నిర్మూలన కార్యక్రమాలను ప్రస్తావించి, శ్రీ నందాకు ఆ విషయంలో పట్టుదలవుంటే, కందురూపాయలు, ఆ పైకరెన్సీ నోట్ల చలామణీ రద్దుచేయాలని సూచించారు. ఆ దిశగా చేసే అంతరిక్కుకుండా దాచివేయబడివున్న 300 కోట్ల రూపాయల నల్లడబ్బు యెక్కడుందో పట్టుపడుతుంది అయితే ప్రభుత్వం యిందుకు సమ్మతించడు గొప్పబాధ్యత చేయి చేసుకోడు' అని ఆయన వ్యాఖ్యానించారు

వివిధ శాసనసభల్లోనూ, పార్లమెంటులోను సభ్యులుగా వున్న ప్రజాసోషలిస్టుపార్టీ సభ్యులను తమ పార్టీలో చేర్చుకుంటున్నందుకు ఆయన కాంగ్రెసునాయకత్వాన్ని ఎనుర్శించారు వారంతా ప్రతిపక్షానికిచెందిన ఓట్లపై ఎన్నికైనవారేగనుక, వారికి పార్టీని మార్చుకొనే నైతిక హక్కులేదని శ్రీ జోషి అన్నారు.

అతినీతి నిర్మూలనకై సందా విజ్ఞప్తి

వాణిజ్య, పారిశ్రామిక సంఘాలకు మరొక లేఖ?

న్యూఢిల్లీ, జూలై 8

అవినీతి నిర్మూలన కార్యక్రమంలో సహకరించవలసిందిగా వాణిజ్య పారిశ్రామిక సంస్థలకు కేంద్ర హోంశాఖామాత్యుడు శ్రీ జి. ఎల్. నందా మరొక లేఖ వ్రాయనున్నారు

అవినీతిని నిర్మూలించే విషయంలో తగు పరిశీలనిచ్చే నిర్దిష్టమైన సూచనలను చేయవలసినదిగా వాణిజ్య, పారిశ్రామిక సంఘాలను హోంమంత్రి కోరనున్నట్లు తెలుస్తున్నది

కొద్దికాలంక్రిందట ప్రధానమైన ఒక వాణిజ్య పారిశ్రామిక సంస్థకు హోంమంత్రి ఒక లేఖ వ్రాశారు. తమ సలహాలతో, అభిప్రాయాలతో అవినీతి నిర్మూలనా కార్యక్రమంలో సహకరించేందుకు వ్యాపార, వాణిజ్య సంస్థల సభ్యులు తమ అంగీకారాన్ని తెలిపారు. అయితే ఎక్కువ సహకారాన్ని ఇవ్వవలసిన భారత వ్యాపార వాణిజ్య, పరిశ్రమల మండలి కలుసుకోడానికి సైతం విరాకరించింది అని సంతానం కమిటీ తన నివేదికలో పేర్కొన్నది.

మిగిలిన బస్సురూట్లను జాతీయంచేసే పథకం

సిద్ధమైనట్టు ఆర్.టి.సి. అధికారి వెల్లడి

త్వరలో హైద్రాబాద్-విశాఖపట్నం బస్సుసర్వీస్ ప్రారంభం

హైదరాబాద్, జూలై 9

ఇప్పటికి ప్రయివేటు ఆపరేటర్లచేతనే బస్సు రవాణా నిర్వహించబడుతున్న ఎనిమిది జిల్లాలలో బస్సు రవాణాను జాతీయం చేయడానికి స్టేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ దశలవారీ కార్యక్రమాన్ని నిర్ణయించింది.

కార్పొరేషన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ వి. ఏ. రామారావు ఈ విషయాన్ని నిన్న యిక్కడ పత్రికా విలేఖరులకు తెలిపారు.

ఆర్. టి. సి. ప్రవేశపెట్టిన రాత్రి బస్సు సర్వీసులను ప్రజలు బాగా వినియోగించుకొంటున్నందునే,దూరప్రాంత ప్రయాణమార్గాలన్నింటిలోను రాత్రి బస్సు సర్వీసులను ప్రారంభించగలమని ఆయన వివరించారు.

హైద్రాబాదు - విశాఖపట్నం బస్సు సర్వీసు

హైద్రాబాద్-విశాఖపట్నం బస్సు సర్వీసును రెండు మూడు నెలలో ప్రారంభించ గలమని ఆయన చెప్పారు.

హైద్రాబాద్ నగరంలో రెండు బ్యాకాలగల కొత్తబస్సులు పాతికింటిని ప్రవేశపెట్టబోతున్నామని ఆయన తెలిపారు.

ఆగస్టు 1 నుంచి బస్సు చార్జీలలో మార్పు

బస్సు చార్జీలను వసూలు చేయడంలో ఆర్. టి. సి. ఉద్యోగులు యెదుర్కొంటున్న కొన్ని ఇబ్బందులను తొలగించే నిమిత్తం బస్సుచార్జీలలో మార్పులు, చేయబోతున్నామని ఆగస్టు 1 వ తేదీనుంచి అవి అమలులోకి వస్తాయని ఆయన ప్రకటించారు.

ఈ మార్పులవల్ల 6 పైసల టిక్కెట్టు 7 పైసలకు, 9 పైసల టిక్కెట్టు 10 పైసలకు, 10 పైసల టిక్కెట్టు 30 పైసలకు పెరుగుతాయి. పోతే, 12 పైసల టిక్కెట్టు 10 పైసలకు, 16 పైసల టిక్కెట్టు 15 పైసలకు, 23 పైసలటిక్కెట్టు 20 పైసలకు, 28 పైసల టిక్కెట్టు 25 పైసలకు, 34 పైసల టిక్కెట్టు 30 పైసలకు, 37 పైసల టిక్కెట్టు 35 పైసలకు, 41 పైసల టిక్కెట్టు 35 పైసలకు తగ్గుతుంది.

ఈ మార్పును ప్రవేశపెట్టిన తర్వాతకూడా ఆంధ్రప్రదేశ్‌లోని బస్సురేట్లు దేశం మొత్తం మీదనే అతి తక్కువ రేట్లుగా వుండగలవని ఆయన తక్కువ్‌ణించారు.

ఆర్.టి.సి.కి కొత్తభవనాలు

ఉస్మానియా యూనివర్శిటీ ప్రాంగణాలలో అవసరాలనుబట్టి 4 నేల చదరపు గజాల స్థలాన్ని 4 లక్షలకు ఆర్. టి. సి. కొన్నదని, అక్కడ డివిజనల్ ఆఫీసులకు నాలుగు అంతస్థుల భవనాన్ని నిర్మించబోతున్నామని, అక్కడే బస్సుస్టాండ్ ఏర్పాటుచేస్తున్నామని ఆయన వివరించారు.

సాంబల్లి, దార్శనాల్‌లో బస్సుస్టాండులను నిర్మాణానికి స్థలాలు పేకరించబోతున్నట్లు ఆయన తెలిపారు.

కాచిగూడ, నరసింగర్‌లో శాశ్వతమయిన బస్సుడిపోలు నిర్మించగలవని ఆయనఅన్నారు.

మహారాష్ట్రకు 25 వేల టన్నుల బియ్యం

కేంద్రం నుండి

బొంబాయి, జూలై 8

మహారాష్ట్రకు ప్రస్తుత నెలకు 25 వేల టన్నుల బియ్యం కేంద్ర ప్రభుత్వం కేటాయించిందని రాష్ట్ర పౌర సరఫరా శాఖ మంత్రి శ్రీ తరియార్‌ఖాన్ నేడిచ్చట తెలియజేశారు.

జూలై మాసానికి గాను 93 వేల టన్నుల గోధుమలు రాష్ట్రానికి విడుదల చేసినట్లుకూడా తెలియజేశాడు.

దీనితో కలుపుకొని మహారాష్ట్రకు యీ నెలకు 1.18 లక్షల టన్నుల ఆహారధాన్యాలు కేంద్రప్రభుత్వం కేటాయించింది.

చౌకదుకాణాలనుండి కార్డు ఉన్నవారు పదికిలోలకు మించకుండా ఎర్ర, లేదా తెల్లగోధుమలుకొనే అవకాశం యివ్వబడానికి ప్రభుత్వం నిర్ణయించిందనికూడా చెప్పారు.

జే యింజనీరింగ్ కార్మికుల ఆందోళన

హైద్రాబాద్‌లో

హైద్రాబాద్, జూలై 9

స్థానిక జే యింజనీరింగ్ కార్మికులు, తమ కోర్కెలతో యాజమాన్యం అసహకారానికి పైకి అసమ్మతిగా విన్న యిక్కడ నిరసనదినం జరిపారు.

కార్మికుల కోర్కెలకు సంబంధించిన కొన్ని అంశాలపై యూనియన్‌కూ, స్థానిక మేనేజిమెంటుకూ రెండు నెలల క్రితమే కార్మికుల అధికారుల సమక్షంలో ఒక ఒప్పందం కుదిరింది. దాని ఆధారంగా అధికారులు ఒప్పందం మీద సంతకాలు చేశారు. అయితే మేనేజిమెంటువారు యిప్పుడు అమలుపరిచే సంతకాలు పెడ్డానికి నిరాకరిస్తున్నారు.

ధరలు విపరీతంగా పెరిగిపోతున్నా, యీ కార్మికుల కడుపుకష్టం లో మార్పులేదు. సాంకేతిక శిక్షణ కలిగి నిపుణులే పనివారికి కొత్త ప్యాక్టరీలలోకంటే తక్కువ జీతాలిస్తున్నారు.

'పరిశుద్ధ పాలన'

పంజాబ్ ముఖ్యమంత్రి వివరణ

చండీగఢ్, జూలై 9

పంజాబ్ రాష్ట్రంలో కార్యనిర్వాహక న్యాయశాఖలను వేరుచేసే కార్యక్రమం త్వరలో ప్రారంభమౌతుందని కొత్త ముఖ్యమంత్రి శ్రీ రామకిషన్ నిన్న యిక్కడ పత్రికావారికి చెప్పారు.

అవినీతి, భ్రష్టాచారాలను నిర్మూలించే దిశలో రాష్ట్రపాలనలో ఒక నిమా కమిషన్‌ను యేర్పాటు చేస్తామనీ, సంయుక్త పరిపాలన సమితి కాలాలను యేర్పాటు చేస్తామనీ చెప్పారు.

రాష్ట్రంలో పరిపక్వమైన పరిపాలనసేర్పాటు చేయడమూ, వ్యవసాయాభివృద్ధి, కుటుంబ నియంత్రణ పథకాలకు తన ప్రభుత్వం సర్వ ప్రాధాన్యత యిస్తుందనీ ఆయన చెప్పారు.

మత విషయిక సంస్థల అంతరంగిక వ్యవహారాలలో ప్రభుత్వం జోక్యం కల్పించుకోదు. ప్రజాస్వామ్యానికి, పంచాయతీరాజ్ లక్ష్యానికి విరుద్ధంగావున్న 'బైలాదాదు', 'ఇనాందారు' వ్యవస్థలను రద్దుచేస్తుందని ఆయన చెప్పారు

పంజాబ్ రాష్ట్రంలో ఈ రెండు వ్యవస్థలను మాజీ ముఖ్యమంత్రి కైరాన్ హయాంలో పునరుద్ధరించారు. కొందరు కాంగ్రెస్ వాదులతో సహా ప్రతిపక్షాలన్నీ ఈ పునరుద్ధరణను ప్రతిఘటించినా కైరాన్ లక్ష్యపెట్టలేదు

పారిశ్రామిక రంగాభివృద్ధి కుటుంబ నడుస్తున్న కృత్రిమ కంట్రోళ్ళను సడలించి, చిన్న ఎరిక్షములను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని కూడా ఆయన చెప్పారు.

మార్మగోవా ప్రాంతంలో 144 వ సెక్షన్

పాంజిం, జూలై 8

పోటీ కార్మిక సంఘాల తాలూకు సభ్యులు కొట్టుకోవటం మూలకంగా మార్మగోవారేవు ప్రాంతంలోనూ, వాస్కోడిగామాపట్టణప్రాంతంలోనూ సభలు, ఊరేగింపులు నిషేధిస్తూ 144వ సెక్షన్ జారీచేశారు

ఏ. ఐ. టి. యు. సి. కి అనుబంధించబడిన మార్మగోవా రేవు డాక్ కర్మికుల సంఘ కార్యదర్శి శ్రీ గజానన్ పాటిల్, హింద్‌మజ్దూర్ సంఘానికి అనుబంధించబడిన రవాణా, డాక్ కార్మికుల సంఘ (గోవా) ప్రధాన కార్యదర్శి శ్రీ రమేశ్ దేశాయ్ గార్లతో పాటు మరో 55 మంది కార్మికులను యీ సందర్భంగా పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు.

విజయవాడ స్టోర్సు తగాదా

దర్యాప్తు జరిపించడానికి ప్రత్యేకాధికారి నియామకం

హైద్రాబాద్, జూలై 9

గత ఆదివారంనాడు జరిగిన విజయవాడ కో-ఆపరేటివ్‌స్టోర్సు ఎన్నికలపై వెంటనే దర్యాప్తు జరిపి, సాధ్యమైనంత త్వరగా ప్రభుత్వానికి నివేదిక సమర్పించవలసిందని హైద్రాబాద్ కో ఆపరేటివు సొసైటీల జాయింట్ రిజిస్ట్రార్ అలీ అస్గర్‌ను ఆదేశించారు.

దర్యాప్తు జరపటంలో ఆయన విజయవాడ కో-ఆపరేటివు సొసైటీల ప్రాంతీయజాయింటు డైరెక్టరు శ్రీనజీబుద్దీన్‌సహాయంతీసుకుంటాడు.

వెంటనే విజయవాడకు బయలుదేరవలసిందిగా శ్రీ అలీ అస్గర్‌ను ప్రభుత్వం ఆదేశించింది.

శ్రీ జి. యన్. రాజు ప్రకటన

విజయవాడ, జూలై 7

నేను డాక్టరు టి. వి. యన్. చలపతిరావుగారిని కాల్చివేస్తానన్నట్లు ఈ నెల 6 వ తేదీ "విశాలాంధ్ర"లో ప్రకటించారు. ఇది సత్యవిదూరం,కల్పితం" అని శ్రీజి. యన్. రాజు ఒక ప్రకటన పంపారు.

బాలికలకు ఉచిత విద్యాబోధన

అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన

హైద్రాబాద్, జూలై 9

పాఠశాలలో బాలికలకు ఉచితంగా విద్యాబోధన జరపాలన్న ప్రభుత్వ ఉత్తర్వును నిక్కచ్చిగా అమలుపరుస్తామని ఇప్పటివరకు ప్రభుత్వ దృష్టికి రాలేదని నిన్న శాసనసభలో ముఖ్యమంత్రి ఒక కాల్ అటెన్షన్ నోటీసుకు సమాధానమిస్తూ ఒక ప్రకటన చేశారు.

నిజామాబాద్‌లో బాలబాలికలు కలిసి చదువుకునేందుకు ఒక విద్యాలయంలో బాలికల నుంచి ఫీజులు వసూలు చేస్తున్నారనీ, అందుకుగాను లోని కొన్ని విద్యాలయాలలో కూడా అట్లే జరుగుతున్నదనీ ప్రభుత్వ దృష్టికి తెస్తూ శ్రీ రామచంద్రరావు దేశాయిండే కాల్ అటెన్షన్ నోటీసును అసెంబ్లీలో ప్రతిపాదించారు.

ప్రభుత్వం జిల్లాపరిషత్తులు నిర్వహిస్తున్న పాఠశాలల లన్నింటిలోను బాలికలకు ఉచితంగానే విద్యాబోధన జరుగుతున్నదనీ, అయితే డైరక్టర్ ఆఫ్ పబ్లిక్ యన్‌స్ట్రక్షన్ అనుమతితో కొన్ని ప్రయివేటు పాఠశాలల నిర్వాహకులు బాలికలనుంచి ప్రత్యేక రుసుములను వసూలు చేస్తున్నారనీ ముఖ్యమంత్రి తన ప్రకటనలో వివరించారు.

ఇరాన్ ప్రతినిధులతో కేంద్ర పెట్రోలియంశాఖ ప్రతినిధుల చర్చ

న్యూఢిల్లీ, జూలై 8

కేంద్ర పెట్రోలియం, రసాయనాల మంత్రిత్వశాఖ అధికారులు ఇరాన్‌నుంచి వచ్చిన ఒక నూనె కంపెనీ ప్రతినిధులతో నేడు చర్చలు ప్రారంభించారు.

మద్రాసు, హల్దీలవద్ద నిర్మింపదలపెట్టిన నూనెశుద్ధి కర్మాగారాల నిర్మాణంలో ఉభయ దేశాలమధ్య సహకారాభివృద్ధి గల అవకాశాలను గురించి వారు తర్కించినట్లు తెలుస్తున్నది.

వేయిమందితో సమానంగా బొగ్గుత్రవ్వే యంత్రం

బీహారులో పని ప్రారంభం

హైద్రాబాద్, జూలై 9

వేయిమంది బొగ్గుగని పనివారితోసమానంగా పనిచేయగల బొగ్గు త్రవ్వే యంత్రాన్ని జాతీయ బొగ్గు అభివృద్ధి కార్పొరేషన్‌వారు వారుకలోనికి తీసికొని వచ్చారు ఈ యంత్రం వెల 10 లక్షల రూపాయలు. బీహార్‌లోని చల్‌కారి గనులలో ఈ యంత్రం పని అరంభించింది కార్పొరేషన్ అధ్యక్షులు శ్రీ ఎస్. పి. లాల్ తెల్పారు.

మూలిగే నక్కపై తాటికాయ

మెక్సికోప్రజల హృదయ విదారక స్థితి

మెక్సికో, జూలై 8

మొన్న సోమవారం భూకంపం తర్వాత ఎడతెగకుండా భారీవర్షాలు పడుతున్నందువల్ల దక్షిణ మెక్సికో, గ్వటేరోరాష్ట్రాలు మిగతా ప్రదేశం నుండి పూర్తిగా వేరుపడిపోయాయి. మూలిగే నక్కపై తాటికాయ పడిన చందంగా వుంది అక్కడి ప్రజల స్థితి.

భూకంప బాధితుల సహాయార్థం ఎన్నో సహాయక దళాలు భారీవర్షాలు, వరదలవల్ల అడుగడుగు కలుగుతున్నాయి.

రోడ్లు, టెలిఫోన్, టెలిగ్రాఫ్ సంబంధాలు దాదాపు 24 కేంద్రాలలో పాడైపోయాయి.

దెబ్బతిన్న ప్రాంతాలకు విమానాల్వారా మినహా సహాయాలు చేరేమార్గం కనిపించడం లేదు.

భూకంపంవల్ల 23 గురు చనిపోగా 50 మంది గాయపడ్డారు. 59 వేల మంది నిర్వాసితులయ్యారని రాష్ట్ర గవర్నర్ ప్రకటించారు.

పోటీ పార్టీలో భిన్న సిద్ధాంత ధోరణులు

వెనారి జూలై 9

ప్రస్తుతం ఇక్కడ జరుగుతున్న అఖిల భారత పోటీ కమ్యూనిస్టుపార్టీ సదస్సులో తర్కవితర్కాలుగా వున్న నాలుగు డాక్యుమెంట్లను ఎరిపితే ఈ సదస్సులో పాల్గొంటున్న నాయకులమధ్య సిద్ధాంత సమైక్యత ఏ మాత్రం లేనట్టు ద్యోతకమవుతున్నది

అతివాద కమ్యూనిస్టువాయకులుగాచెప్పబడుతున్నవారిలో అత్యధికులుకలిసి రూపొందించిన కార్యక్రమ ముసాయిదాకు ప్రధానా శ్రీ ఇ. ఎమ్ ఎస్ నంబూద్రిపాద్ తయారు చేసిన డాక్యుమెంటుపై ఈ క్రింది అంశాలు ఈ సందర్భంలో గమనార్హమైనవి.

కమ్యూనిస్టుపార్టీ విజయవాడ మహాసభలో ఆమోదించబడిన రాజకీయ విధానానికి, జాతీయ సమితి హైదరాబాద్ సమావేశంలో ఆమోదించిన తీర్మానంలో సూచించిన సిద్ధాంతపై ఏర్పడికి కమ్యూనిస్టుపార్టీ ఉ, ద తప్పకుండా కట్టుబడి వుంటూ భారత-చైనా సరిహద్దు సమస్యపై పార్టీ కార్య కలాపాలను కొనసాగించవలసి వుంటుందని, అలా చేయకపోతే పార్టీ వ్యతిరేకులు మొదట ఒకవర్గంపైన దాడులు చేసి, తరువాత రెండవ వర్గంపైన దెబ్బతీస్తారని శ్రీ నంబూద్రిపాద్ తన డాక్యుమెంటులో హెచ్చరించారు.

ఈనాడు పార్టీలో పంతంపెంచిన అవాంఛనీయ పరిణామాలకు జాతీయ సమితిలోని మెజారిటీ, మైనారిటీవరం కూడా బాధ్యులేనని ఆయన విమర్శించారు.

పార్టీలోని అతివాదులను "స్వాధ్యక్షతిరేకులని, పార్టీలోనిమెజారిటీవి "రివిజనిస్టులని" పేరుపెట్టి పిల్చుకోవడంవల్ల పార్టీలో ముఖాతత్వం నిర్మూలనం కావనికూడా ఆయన తన డాక్యుమెంటులో పేర్కొన్నారు.

జ్యోతిబాసు డాక్యుమెంటు

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో సిద్ధాంత విభేదాలపై పదకొండుమంది అతివాద కమ్యూనిస్టు నాయకులు కలసి తయారుచేసిన డాక్యుమెంటుకు ప్రతిగా జ్యోతిబాసు తయారు చేసిన డాక్యుమెంటులోని ఈ క్రింది అంశాలు ఈ సందర్భంలో గమనార్హమైనవి

ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలోని తాజా పరిణామాలను పరిశీలిస్తే, రివిజనిజము, అతివాద ఒంటెద్రుపోకడ - ఈ రెండూకూడా ప్రమాదకరంగా పరిణమిస్తున్నట్టు స్పష్టమవుతున్నదని శ్రీ జ్యోతిబాసు తన డాక్యుమెంటులో పేర్కొన్నారు.

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రస్తుతం కొనసాగుతున్న సిద్ధాంత మహాదర్శంలో పాల్గొనకుండా భారత కమ్యూనిస్టు పార్టీ చేతులు ముడుచుకొని కూర్చోవటం కూడదని కూడా ఆయన వక్కాణించారు.

చైనా కమ్యూనిస్టునాయకులు చిత్రిస్తున్నట్టు రష్యా, అమెరికన్ సామ్రాజ్యవాదులతో కలిసిపోయినట్టు చెప్పడం సరికాదని అలాగే చైనా నాయకులుచిత్రించ అనహనాన్ని,అతివాదఒంటెద్రుపోకడను ప్రదర్శించుచున్నంత మాత్రాన, వారిని ట్రాట్స్కీ వాదులక్రింద జమకట్టడం కూడా సరికాదని శ్రీ జ్యోతిబాసు తన డాక్యుమెంటులో వివరించారు.

ఆఫ్రికా ఆసియా, లాటిన్ అమెరికాలలో అలక్ష్యం చేయడానికి వీలులేనిశక్తిగా చైనా ఉందని ఆయన అన్నారు

ప్రపంచ కమ్యూనిస్టుపార్టీల మధ్య సమానత్వ సూత్రాన్ని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ అమోదిస్తూనే, అగ్రజుని వైఖరిని అవలంభిస్తున్నదని శ్రీ జ్యోతిబాసు విమర్శించారు.

దక్షిణమండల ఆహార, పౌర సరఫరాశాఖల ఉద్యోగుల సమావేశం

బియ్యం ధరల గురించి తాత్కాలిక నిర్ణయం

మద్రాసు, జూలై 8

దక్షిణ మండలంలో బియ్యానికి టోకు, చిల్లర ధరలు నిర్ణయించటానికి ఉపయోగించే సూత్రంవిషయంలో కొన్ని తాత్కాలిక నిర్ణయాలను నేటిసమావేశం ఐదుగురు జరిగిన నాలుగు దక్షిణ రాష్ట్రాల పౌర సరఫరా, ఆహారశాఖల ఉన్నతోద్యోగుల సమావేశంలో చేశారు.

మద్రాసు రాష్ట్రపౌర సరఫరా శాఖామంత్రి పనర్ సమావేశానికి అధ్యక్షత వహించారు. కేంద్ర ఆహారశాఖామంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం సూచనలనుపరించి యీ సమావేశం ఏర్పాటు చేశారు.

బియ్యం టోకు, చిల్లర ధరలు నిర్ణయించటానికి ఉపయోగించే సూత్రంవల్ల కొన్ని తాత్కాలిక నిర్ణయాలు చేసినట్లు సమావేశం అనంతరం అధికార ప్రతినిధి ఒకరు తెలియచేశారు. ఈ సూచనలను ఆయా రాష్ట్రముఖ్యమంత్రులకు ఆయా ప్రతినిధులు తెలియజేస్తారనికూడా చెప్పారు.

పెదవడ్లపూడి అధ్యక్షుడుగా శ్రీ రామకృష్ణయ్యఎన్నిక

మంగళగిరి, జూలై 7

మంగళగిరి పంచాయతీ సమితిలోని పెదవడ్లపూడి పంచాయతీ అధ్యక్షుని ఎన్నిక జూలై 2 వ తేదీన జరిగింది. అధ్యక్షుడుగా మంగళగిరి బ్లాక్ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ నాగళ్ళ రామకృష్ణయ్యగారు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఉపాధ్యక్షుడుగా శ్రీ భావన సీతారామయ్యగారు ఎన్నికైనారు.

జూన్ 4వ తేదీన జరగవలసిన ఈ పంచాయతీ ఎన్నికలు కాంగ్రెస్, స్వతంత్రపార్టీలకు చెందిన కొందరుస్థానిక అధ్యక్షులు విధేయిస్తూ 144వ సెక్షన్ జారీచేయడం వల్ల ఆగిపోయినది.

మొత్తం పంచాయతీలోని 13 సీట్లలో కమ్యూనిస్టుపార్టీకి 10 సీట్లు పోటీ లేకుండా వచ్చినవి. మిగిలిన 3 సీట్లకు మాత్రమే పోటీపెట్టిన కాంగ్రెసు, స్వతంత్రపార్టీల అభ్యర్థులు ఆ ఎన్నికలు జరక్కుండా తెచ్చిన స్టే ఆర్డరు మీద హైకోర్టు విచారించి పోటీ లేకుండా వచ్చిన పది సీట్లు ఎన్నికను కాయపర్చింది. పోటీపడ్డ 3 సీట్లకు మాత్రమే ఎన్నికలు జరగవలసి ఉంది. (ఎ.వి)

మహారాష్ట్రలో 10 వేల కాందిశీకకుటుంబాలకు పునరావాసం

న్యూఢిల్లీ జూలై 8

తూర్పు పాకిస్తాన్ నుండి వచ్చిన కాందిశీకులను మహారాష్ట్రలో పునరావాసం కల్పించే పథకాలను గురించి, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, కేంద్ర పునరావాస మంత్రిత్వశాఖలో నేడిక్కడ చర్చలు జరిపారు.

రాష్ట్ర ప్రభుత్వం 10 వేల కుటుంబాలకు రాష్ట్రంలో పునరావాసం కల్పించటానికి అంగీకరించింది వీనిలో 8 వేల కుటుంబాలు వ్యవసాయంపై ఆధారపడతాయి.

వచ్చే రెండు మూడు సంవత్సరాలలో థాండ్ జిల్లాలో 40 వేల ఎకరాలు సాగులోనికి తీసుకొని రావటానికి వీలుంటుంది. ఆ ప్రాంతంలోనే వ్యవసాయం మీద ఆధారపడే కాందిశీకులకు పునరావాసం ఏర్పాటు చేస్తారు. భావతిలోని యుద్ధ నరికరాల ఫ్యాక్టరీలోనూ, థాండ్ జిల్లాలోని చేనేత మిల్లు, బొగ్గుగనుల లోనూ మిగతా రెండువేల కుటుంబాలవారికి ఉద్యోగ వసతి చూపించే ప్రయత్నాలు

ఆహార పదార్థాల ధరలు తగ్గించాలి

నర్సాపురం పట్టణ కమ్యూనిస్టు కమిటీ తీర్మానం

నర్సాపురం, జూలై 7

పశ్చిమ గోదావరిజిల్లా నర్సాపురం పట్టణ కమ్యూనిస్టు కమిటీ సమావేశం జూలై 2 వ తేదీ రాత్రి శ్రీ ఆరేటి సద్గురుదారి అధ్యక్షతను జరిగింది సమావేశంలో ప్రదేశ్ సమితి నిర్ణయాలు, అధికధరలు గురించి కార్యదర్శి శ్రీ బి వి గోపాలరాజుగారు వివరించారు

తర్వాత యీ దిగువ తీర్మానములను ఆమోదించారు

"అధిక ధరలు అరికట్టుటకు ప్రభుత్వం నిర్మాణాత్మకమైన సత్వరచర్యలుతీసుకోవాలి వెంటనే చౌక డిపోలు తెరవాలి చౌక డిపోల ద్వారా బియ్యము మాత్రమే కాకుండా, అపరాలు, వగైరా కిరాణా సరుకులు కూడా కంట్రోలు ధరలకు సప్లయిచేయాలి. ఆహార పదార్థాల ధరవరలు నిత్యం పెరిగిపోతూ వున్నాయి పరిస్థితులు విషమించకముందే ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలి".

"నర్సాపురం – కొచ్చర్లు రోడ్డుకు నర్సాపురం కాలువమీద మేడర్ల యిండ్లవద్ద కట్టిన వంతెన అపాయకరంగా వున్నది. అపాయము అని బోర్డుకూడ కట్టబడి వున్నది కాని లారీలు, బస్సులు బండ్లు మామూలుగానే పోవుచున్నవి వంతెనకు పడవర వైపున వున్న రోడ్డును ప్రక్కన ఇసుక కడ్డీతో కొంత దూరము ఫెన్సింగ్ వుండేది. అది కూడ పోయినది. పైగా వర్షమునకు రోడ్డు పోయినందున వంతెన చివర గండిపడి గోతులు ఏర్పడినవి. ఇందువల్ల బండ్లు రిక్షాలు గోతులలోపడి క్రిందికి దొర్లిపోతున్నవి. కొన్ని ప్రమాదములు కూడా జరిగినవి".

"రైలుస్టేషనుకు తూర్పుద్వారానే నిత్యమూ బండ్లు – రిక్షాలు వెడుతూ వస్తూవుంటాయి ఇంత ముఖ్యమైన రహదారి కలిగివున్న వంతెననూ రోడ్డునూ, హైవేనువారు బాధ్యతా రహితముగా చూచుట క్షమింపరానిది ఈవిషయమై స్థానిక సూపర్‌వైజరుకు రిపోర్టు చేసినప్పటికి అలా పాలానలేదు. కనుక ప్రభుత్వమువారు వెంటనే దీని మరామత్తుకు పూనుకోవాలి". (వి.వి.)

రాజమండ్రి బిల్డింగ్ కార్మికుల అభ్యర్థన

రాజమండ్రి, జూలై 5

నేడు శ్రీ జక్కా అప్పలస్వామిగారి అధ్యక్షతను జరిగిన రాజమండ్రి బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్సు యూనియన్ జనరల్ బాడీ సమావేశములో ధరల పెరుగుదలకు ఆందోళన వ్యక్తపరుస్తూ పలుపురు మాట్లాడారు.

ప్రభుత్వం ధరలను అదుపులో పెట్టాలని కోరుతూ క్రింది తీర్మానం చేశారు.

'జీవితావసరవస్తువుల ధరలు రోజురోజుకు పెరిగిపోతున్నందున జీవన స్థితి దుర్భరంగా తయారైనది. ముఖ్యంగా చేతి వృత్తులవారి అవస్థలకు, కొనుగోలు వస్తువుల ధరలకు ఎంతమాత్రము పొంతనం లేదు నిత్యము తయారుకోళనతో రోజు గడవడమే కష్టంగా యున్నది.

ఈ పరిస్థితిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు ధరలను అదుపులో పెట్టటం ద్వారా పరిస్థితిని అదుపులోకి తీసుకురావాలి ఆహార దాన్యాల నిల్వలను బయటకు తీయించి సరసమైన ధరలకు అమ్మించాలి" (వి.వి.)

నర్సాపురం చేనేతసంఘ కార్యవర్గం

నర్సాపురం, జూలై 7

శ్రీ ఏ పర్సింహమూర్తిగారి అధ్యక్షతను పశ్చిమగోదావరిజిల్లా నర్సాపురం పట్టణ చేనేత వారిగ్రామికుల సమావేశం ఈ నెల 6 న జరిగినది ఆహార వదార్థాల ధరలు విపరీతంగా పెరిగిపోతూ వున్నందువల్ల తమ మజూరీలుకూడా పెంచవలెనని యజమానులను కోరుతూ తీర్మానింతడమైనది.

పట్టణంలో దాదాపు 80 మంది చేనేత కార్మికులు ఇండ్లులేనందువల్ల అద్దెయిండ్లలో నివసిస్తూ వున్నారు వారికి నెం 18 రు 60 లు కంటే హెచ్చు ఆదాయం రావటంలేదు కుటుంబ పోషణ కష్టముగా వున్నది. ఇండ్ల అద్దెకూడా ఇచ్చుకోలేని స్థితిలోవున్నారు కనుక ప్రభుత్వంవారు వీరికై ఉచితముగా ఇండ్లస్థలము యిప్పించవలెనని కోరుతూ తీర్మానించడమైనది

చౌకడిపోలు వెంటనే తెరచి ఆహార పదార్థాల ధరలు కంట్రోలు చేయాలని మరొక తీర్మానం చేశారు

తర్వాత యీ దిగువ సభ్యులతో పట్టణ చేనేత సంఘ కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు

అధ్యక్షులు ఆళ్ల గంగరాజు (అధ్యక్షులు), వేదరాజు అమ్మిరాజు (కార్యదర్శి), సభ్యులు. శ్రీ పిచ్చిక నరసింహమూర్తి, శ్రీ కొండా మల్లి భాస్కరరావు, శ్రీ బళ్ళ కోటమల్లయ్య.

శ్రీ చాగ్లా సోవియట్ పర్యటన

ఈనెల 17న మాస్కో ప్రయాణం

న్యూఢిల్లీ, జూలై 8

కేంద్ర విద్యామంత్రి శ్రీ చాగ్లా ఈ నెల 17 వ తేదీన బయలుదేరి మాస్కో వెళుతున్నారు. సోవియట్ విద్యా సాంస్కృతిక మంత్రి ఆహ్వానాన్ని పురస్కరించుకొని శ్రీ చాగ్లా పది రోజులపాటు సోవియట్ యూనియన్‌లో పర్యటిస్తారు.

గత సంవత్సరం సోవియట్ మంత్రులు భారత దేశానికి వచ్చిన సందర్భంలో విద్యామంత్రిని ఆహ్వానించారు. భారత దేశంలో సోవియట్ దౌత్య ప్రతినిధి కొరోవిన్ నేడు విద్యామంత్రి శ్రీ చాగ్లను కలుసుకొని తిరిగి ఈ ఆహ్వానాన్ని అందజేశారు.

సోవియట్‌లో తన పర్యటనకు రాజకీయ ప్రాధాన్యం ఏమీలేదని, కాశ్మీర్ సమస్యతో కూడ ప్రమేయం లేదని రాను శేవలం విద్యామంత్రిగానే సోవియట్ యూనియన్ సందర్శిస్తున్నానని శ్రీ చాగ్లా చెప్పారు.

ఈ సందర్భంలో శ్రీ చాగ్లా బలేరియా, చెకోస్లోవేకియా దేశాలలో పర్యటించి అక్కడ లతో చేసుకున్న సాంస్కృతిక ఒప్పందాలను ఎరిలించి ఆగస్టు రెండవతేదీన భారతదేశం తిరిగి వస్తారు.

సరిహద్దుల్లో కాల్పులు

ఇద్దరు పాకిస్తానీయుల మృతి

జమ్మూ జూలై 8

జమ్మూ కాశ్మీర్‌కు చెందిన నౌషేరా ప్రాంతంలో నిన్న భారతీయ గస్తీదళం స్వీయ రక్షణకై సాగించిన కాల్పుల్లో ఒక పాకిస్తాన్ సైనికుడు మరొక పౌరుడు చనిపోయారని నేడిక్కడికి అందిన అధికార వర్తమానంబట్టి తెలుస్తూవుంది.

పాకిస్తాన్ దళాలు నౌషేరానుండి ఎనిమిది మైళ్ళదూరం భారత భూభాగంలోకి అక్రమంగా ప్రవేశించి కాల్పులు సాగించాయి భారతీయ సైనికులు స్వీయ రక్షణకు తిరిగి కాల్పులు సాగించగా పాక్ సైనికులు వెనుకకు ఉపసంహరించుకున్నారు. వీరిలో ఒక సైనికుడు మరణించాడు. ఒక భారతీయ సైనికుడు ప్రమాదంలో వ్యల్పంగా గాయపడ్డాడు.

వియత్నాంపై జెనీవా సభ

యూథాంట్ అభిభాషణ

న్యూయార్కు, జూలై 8

వియత్నాం సమస్యపై జెనీవా మహాసభ ఏర్పాటుచేయాలని బరాన ప్రధాన కార్యదర్శి యూథాంట్ నేడు పిలుపిచ్చారు.

దక్షిణ వియత్నాంలో సైనిక తిరుగుబాటు ఉధృతం చేసినందువల్ల శాంతి యేర్పడవలసిన పక్షమైందని ఈ సమస్య పరిష్కారానికి ఒకే రాజకీయ దౌత్య సంప్రదింపులే పరిష్కారమని యూథాంట్ నేడిక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ చెప్పారు

క్రీ॥ శ్రీ॥ నెహ్రూకు బోర్గీబా శ్రద్ధాంజలి

జెనీవా, జూలై 7

క్రీ॥ శ్రీ॥ జవహర్‌లాల్ నెహ్రూ గొప్ప స్వాతంత్ర్య యోధుడని ట్యునీషియా అధ్యక్షుడు బోర్గీబా నేడు ఉపరాష్ట్రపతి జాకీర్ హుసేన్‌తో అన్నారు.

ట్యూనీషియాలో నాల్గు రోజులు పర్యటనకు వచ్చిన శ్రీ హుసేన్ నేడు బోర్గీబాను ఆయన స్వగృహంలో కలుసుకున్నారు.

ట్యూనీషియా అధ్యక్షునిగా ఎన్నిక కాకముందు తాను భారత దేశంలో పర్యటించిన నాటిస్మృతులు ఇంకా చెరిగిపోలేదని బోర్గీబా అన్నారు.

స్వర్గీయ నెహ్రూ ఒక గొప్ప స్వాతంత్ర్య యోధుడు ఆయన అందరికంటే స్వాతంత్ర్య ఉద్యమంలో అగ్రగామిగా నిర్విపమ వ్యక్తి ఆయన లేకపోవటం స్వతంత్ర ఉద్యమా లన్నింటికీ నష్టం.

శ్రీ హుసేన్ సమాధానమిస్తూ "స్వాతంత్ర్య పోరాటంలో పరస్పరం సహకరించుకొందాం" అన్నారు.

ట్యునీషియా స్వాతంత్ర్య సంగ్రామంలో అసువులర్పించిన యోధుల సమాధికి పుష్పాంజలి సమర్పించిన తర్వాత శ్రీ హుసేన్ నేడుదయం జెనీవాలో వచ్చారు

భారతదేశాన్ని మరోసారి సందర్శించ వలసిందిగా ఆయన బోర్గీబాను ఆహ్వానించారు.

ధరల పెరుగుదల

సంయుక్త సోషలిస్టు పార్టీ ఆందోళన

న్యూఢిల్లీ, జూలై 8

జీవితావసరవస్తువుల ధరల పెరుగుదల పట్ల తమ తీవ్ర ఆందోళనను వ్యక్తం చేస్తూ సంయుక్త సోషలిస్టు పార్టీ కేంద్ర కార్యదర్శి వర్గం నిన్న యిక్కడ ఒక తీర్మానం ఆమోదించింది ప్రభుత్వం పారిశ్రామిక పెట్టుబడిదారుల ఆహారధాన్యాల వర్తకులపట్ల పక్షపాతం చూపుతున్నదని వారు విమర్శించారు

"ముఖ్యమంత్రుల సభగురించి చాలా ఆర్భాటం చేశారు అయినా ఆసభ సాధించిందేమీ లేదు అని వారి ప్రకటనలో విమర్శించారు.

ఆహార ధాన్యాలపై అమ్మకం ఎన్నుకు రద్దుచేయాలని స్వల్ప ఆదాయకర వర్తకవాయిదా వస్తువులపై పన్నులను యింకాధికంగా తగ్గించాలని వారు కోరారు.

మురుడ్ ఉదంతంలో వాల్కాట్ పాత్ర

బొంబాయి జూలై 8

గత నెల 6 వ తేదీన బొంబాయి రాష్ట్రంలోని మురుడ్ వద్ద దిగి, పోలీసుల కన్నుగప్పి తప్పించుకొని వెళ్ళిపోయిన విమాన చోదకుడు కాప్టన్ మోర్ స్టర్ అనే అతను లండన్ పోలీసులకు యిచ్చిన వాఙ్మూలం ప్రతిఒకటి మహారాష్ట్ర ప్రభుత్వానికి చేరినట్లు నిన్న అధికారరీత్యా ప్రకటించారు

గత సంవత్సరం ఢిల్లీకి ఆయుధాలను చేరవేసిన సందర్భంలో పట్టుబడి అతడువరి తప్పించుకుపోయిన డానియల్ వాల్కాట్ తనను బెదిరించి యీ పనికి తుదుర్చుకున్నాడని మోర్‌స్టర్ తన వాఙ్మూలంలో చెప్పారు.

వాల్కాట్ ప్రస్తుతం జాన్‌ఏల్ అనే పూరుపేరుతో వ్యవహరిస్తున్నట్లుకూడా అతడు బైటపెట్టాడు.

దొంగిలంగారం చేరవేత కార్యక్రమంలో తాను మురుడ్‌లో దిగినట్లు కూడా అతను అంగీకరించాడు.

వాల్కాట్‌వద్ద వేరువేరు పేర్లతో రెండు అమెరికా –పాస్‌పోర్టులు, మరొక బ్రిటిష్ పాస్‌పోర్టు వున్నవనికూడా అతను చెప్పాడు.

విమానయాన ఉద్యోగుల సమ్మె నోటీసు

అధికారులకు అందజేత

బొంబాయి, జూలై 7

తమ కోర్కెలపట్ల, తాత్కాలిక సహాయం సమస్యపట్ల విమానయాన సంస్థ అధికారుల ధోరణికి నిరసనగా విమానయాన సంస్థల ఉద్యోగులసంఘం విమానయాన అధికారులకు నేడు సమ్మె నోటీసు ఇచ్చారు.

ఈ విషయాన్ని యిచ్చట పత్రికా విలేకరులకు యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. రావ్ తెలియజేస్తూ ఎమర్జన్సీ పరిష్కారానికి, పరిస్థితుల తీవ్రతను గుర్తించి యజమానులు, ప్రభుత్వం వెంటనే సంయుక్త సంప్రదింపులకు పూనుకుంటారని ఆశిస్తున్నానన్నారు.

తాత్కాలిక ప్రభుత్వోద్యోగుల పదవులు ఖాయం

రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, జూలై 7

రాష్ట్రప్రభుత్వ శాఖలలో మూడు అంతకంటే ఎక్కువ సంవత్సరాలు పనిచేసిన ఉద్యోగు లందరిని ఖాయపరుస్తామని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు శాసనసభలో ప్రకటించారు.

ఆ మేరకు ఉత్తరువులు పంపించామని కూడా చెప్పారు అయితే నాగార్జున సాగర్ ప్రాజెక్టు వంటి యితరచోట్ల పనిచేసేవక్కు ధార్లకు కార్మికులకు యీ ఉత్తరువుపర్తించ దని కూడా చెప్పారు

ఈ సంవత్సరంలో ఎక్కువ వసోజన విద్యాకేంద్రాలు ప్రారంభించే విషయం ప్రభుత్వం పరిశీలిస్తోందని మరొక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

పంచదార మిల్లులు

చెఱకు పెంపకం ఎక్కువైన దృష్ట్యా, దేశంలో దక్కెర కొరత దృష్ట్యా రాష్ట్రంలో ఎక్కువ పంచదార మిల్లులు పెట్టుకోటానికి అనుమతి యివ్వాలని కేంద్ర ఆహార, వ్యవసాయశాఖ మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యాన్ని కోరామని ముఖ్యమంత్రి మరొక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఒంగోలులోని జాతీయ మలేరియానిర్మూలన సమితి శాఖ కార్యాలయంలో జాతీయ రక్షణ నిధి దుర్వినియోగం అయినమాట నిజంకాదని శ్రీ వావిలాల అడిగిన ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి తెలియజేశారు.

అయితే, 44 వేల రూపాయల విలువచేసే డి. డి. టి పొడి లెక్కలు జమకట్టలేదన్నారు ఇందుకు బాధ్యులైనవారిపై క్రమశిక్షణాచర్య తీసుకున్నారని చెప్పారు.

దీనిపై ప్రతిపక్ష నాయకులు శ్రీ ఎల్లల మర్రి వెంకటేశ్వర్లు శ్రీ టి నాగిరెడ్డిగార్లు జిల్లాలో జాతీయ రక్షణనిధికి బాధ్యులైన కలెక్టరు యీ అరోపణలపై విచారణజరిపారా అని ప్రశ్నించారు.

వల్లిక్ ఆరోగ్యశాఖ డైరెక్టరు పర్యవేక్షణ కార్యదర్శి యీ విషయంలో దర్యాప్తు జరిపారనీ, ఆరోపణలు నిరాధారమైనవని తేలిందని ముఖ్యమంత్రి చెప్పారు. తిరిగి విచారణ జరిపించాలన్నదానిని తిరస్కరించారు

వచ్చే రెండు సంవత్సరాలలో అదిలాబాద్, నల్గొండ, బందరు, కరీం నగర్ మల్కాజిగిరి అప్పత్రులను ప్రారంభించటాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందని శ్రీ ఎ. నర్సేశ్వరరావు (సి. డి ఎల్ ఎస్) అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆరోగ్య శాఖామంత్రి శ్రీ శివరావు ప్రసాద్ చెప్పారు.

బీహార్ రాష్ట్రశాసనసభ వర్షాకాలపు సమావేశం జూలై 20 న ప్రారంభమై ఇరవై మూడు రోజులపాటు జరుగుతుంది.

ఆగ్నేయాసియా రైల్వే పథకం అభివృద్ధిలో భాగంగా వాల్తేరు స్టేషన్‌లో నిర్మించుతున్న ముడి ఖనిజం నిల్వచేసే యార్డు.

ఆగ్నేయ రైల్వే అభివృద్ధి పథకాలు

ఆగ్నేయరైల్వేలోని వాల్తేరుడివిజన్‌లో బియ్యం, ఉప్పు కలప, బెల్లం, ఇనపరాయి యెగుమతుల పెరుగుదలవల్ల రవాణా 1962వ సంవత్సరాన్నా 1964 నాటికి పెరిగింది. ఆగ్నేయ రైల్వేకి దక్షిణ రైల్వేకి జంక్షనుగా వున్నందు నను, విశాఖ పట్టణం రేవు పారిశ్రామిక కేంద్రంగా ఇరోధిక విస్తరణకు అవకాశం కలిగినది కావడంవల్లా వాల్తేరులో రైల్వేవారి విస్తరణ పథకాలకు యెక్కువప్రాధాన్యముంది.

వీటిలో ప్రధానమైనవి కొత్త మార్షలింగ్ యార్డు నిర్మాణం రోజుకి 400 వేగనులు కూర్చడం మాత్రమే యిప్పుడు న్నదుపాయాలతో చేయగలిగినది మూడవ ప్రణాళిక అవధుకు రోజుకు 700 వేగన్ల చొ॥ కూర్చడానికి వీలుగా రూ 8 కోట్ల ఖర్చుతో కొత్త మార్షలింగ్ యార్డు వాల్తేరులో నిర్మించబడుతోంది. వచ్చిన గూడ్సుబళ్ళను అందుకొనే రిసెప్షన్ యార్డు 14 లైన్లతోనూ, వేగన్లు అనుసరించవలసిన పూళ్ళకు శీటాయింపు జేసే క్లాసిఫికేషన్ యార్డు 28 లైన్లతోనూ, కూర్చిన గూడ్సుబళ్ళను తిరిగి పంపే డిస్పాచ్ యార్డు 12 లైన్లతోనూ యీ మార్షలింగ్ యార్డులో భాగాలు, ఇప్పుడున్నచోటనే యింత అధికతరమైన విస్తరణ సాధించడం సాధ్యంకానందున 500 ఎకరాల విస్తీర్ణంగల చేరే స్థలంలో నవంబరు 63 నుండి పని ప్రారంభమై రోజుకు 60 ట్రక్కులు, 2000 మంది పనివారితో జరుగుతోంది. మార్చి 66 నాటికి యీ నిర్మాణం పూర్తి గావాలని లక్ష్యం.

ఇనపరాయి ఎక్స్ఛేంజియార్డు

మనదేశం జపానుదేశంతో చేసిన కొన్ని ఒడంబడిక ప్రకారం ఒరిస్సాలోని కిరిబురు, మధ్య ప్రదేశ్‌లోని బైలడిల్లా ప్రాంతాల నుండి లభ్యమయ్యే ఇనపరాయిని జపానుకు యెగుమతి చేయాలి ఆ ఎగుమతి విశాఖపట్నం రేవు ద్వారా జరగాలి విశాఖపట్నం రేవులో గంటకు 2000 (2 వేల) టన్నుల చొ॥ యేడాదికి 60 లక్షలటన్నులు ఎగుమతిచేయగలయంత్రతాగాన్ని పోర్టుట్రస్టువారు(రూ 3 కోట్ల ఖర్చు)అమర్చారు. ఇది ఇనుపరాయి మెటల్‌నుండి సరాసరి ఓడలోనికి ఇనుపరాయిని చేరవేస్తుంది ఇనపరాయిని ఈ మెటల్లోనికి చేరవేసే వేగన్లను పేర్చుకొని, కూర్చుకొనుటకు పోర్టువారి వినియోగానికి గాను ఒక కోటి రూపాయల ఖర్చుతో ఆగ్నేయ రైల్వేవారు నిర్మిస్తున్నారు. ఇందులో మొదటి సగం 5 లైన్ల నిర్మాణం 1964 సెప్టెంబరుకు పూర్తవుతుంది, మొత్తం ఓర్ ఎక్స్ఛేంజ్ యార్డు మార్చి 65 అవధుకు పూర్తి కాగలదని అందనా.

డీసెల్ లోకోమోటివ్ షెడ్

ఎక్కువ బరువులను లాగడానికి లాయకైన డీసెల్‌ఇంజన్ల వాడకం రైల్వేలో పెరుగుతోన్నందున అలాటివి 60 ఇంజన్లు వుండేటంత పెద్ద షెడును రూ 1.33 కోట్ల ఖర్చుతో వాల్తేరులో నిర్మించ తలపెట్టారు. పని మడుగుగా సాగుతున్నది.

వాల్తేర్ రైల్వేస్టేషన్ విస్తరణ

రైలు ప్రయాణీకులకు అత్యంత ఆధునిక సదుపాయాలను కలుగజేసే విశాలమైన, ప్రక్కప్రక్కనే వుండే 6 ప్లాట్‌ఫారాలు కలిగిన 2 అంతస్థుల కొత్త రైల్వే స్టేషను నిర్మాణం 32 లక్షల రూపాయల ఖర్చు అయ్యేది తలపెట్టబడింది నవంబర్ '64 లో యీ పని ప్రారంభిస్తారు.

కొత్తవంతెన నుండి విశాఖపట్నం పోర్టుకు రూ 118 లక్షల ఖర్చుతో కూడిన మూడవ లైనును వేయడం; ఆగ్నేయ రైల్వేలోని గోపాలపట్నం దక్షిణ రైల్వేలోని దువ్వాడలను కలిపే (వాల్తేరు తగలకుండా) అడ్డదారికి ఇంటర్‌లైను మార్గాన్ని వేయడం (రూ 52 లక్షల ఖర్చు). పలాస – విజయనగరం సెక్షన్‌లో ఇంటర్‌లైనుమార్గం వేయడం, పలాస స్టేషను యార్డును రూ 60 లక్షల ఖర్చుతో మార్చడం; కొన్ని రైలుస్టేషన్లకు కొత్తగా విద్యుద్దీకరణ చేయడం, వాల్తేరులో 1400 మందికి గృహవసతి నిర్మాణం; వాల్తేరులో రు. 13 లక్షల ఖర్చుతో 80 పడకలు గల రైల్వేఆస్పత్రి నిర్మాణం యివన్నీ— ఆగ్నేయరైల్వేలోని ఆంధ్రప్రాంతంలో తలపెట్టిన యితర విస్తరణ కార్యక్రమాలు.

స్థానిక పత్రికావిలేకరుల బృందానికి స్థానికంగా జరుగుతున్న కృషిని వివరిస్తూ యిక్కడ డివిజనల్ మానేజరింగ్ డైరెక్టర్ శ్రీ కె పి వర్మ మార్షలింగ్‌యార్డుఇంజనీర్ ఇన్‌చీఫ్‌ఆర్ ఆర్ రెడ్డి, ఆగ్నేయరైల్వే పౌర సంబంధాల శాఖాధిపతి శ్రీ ఆర్. దమాలు గారలు వెంటవుండి చూపించారు 3 టైర్ బెర్తులు వగైరాలతో వాల్తేర్ స్టేషన్ కోటా ప్రస్తుతం 4 మాత్రమే ఎదుకు దాలని యీ కోటాని పెంచమన్లు చూడమని పత్రికా విలేకరులు కోరారు.

రీజినల్ ఆర్గనైజర్‌గా నటశ్రీ నియామకం

హైదరాబాద్, జూలై 7

ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక ఎకాడమీ రాష్ట్రంలోని కళాకారులలోనూ, సంస్థలతోనూ సమన్వితత నందించాల నేర్పరచు కునేందుకు రాష్ట్రంలోని మూడు ప్రాంతాలకు రీజినల్ ఆర్గనైజర్లను ముగ్గురిని నియమించటంకొరకు నిర్ణయించింది అందుపై ప్రాథమిక కార్యగా శ్రీ టి కె నటశ్రీ గార్ని సర్కారు జిల్లాలకు అకాడమీ ప్రదమ రీజినల్ ఆర్గనైజరుగా నియమించింది.

అణు మిస్సైలీల గురించి రష్యా - అమెరికా సమాలోచనలు

జెనీవా, జూలై 8

అణు మిస్సైలీల నిర్మూలనకోసం ఒక పథకాన్ని రూపొందించేందుకు తమ ఉభయ ప్రతినిధివర్గాలూ సంప్రదింపులు ప్రారంభించనున్నాయని జెనీవా నిరాయుధీకరణ సభకు సోవియట్ యూనియన్ అమెరికా ప్రతినిధి వర్గాలు నిన్న తెలియజేశాయి

జెనీవా సభకు ఈ రెండు దేశాలూ సహాధ్యక్షులుగా వున్నారు.

అమెరికా-సోవియట్ యూనియన్ సంయుక్తంగా ఈ ప్రకటన చేసినందువల్ల సోవియట్ యూనియన్ గ్రోమికో సభకంపై పట్టుదల వహించడంలేదనీ, మొత్తం కొంత సర్దుబాటుకు సిద్ధమవుతున్నట్లుగోరిస్తున్నదని పశ్చిమ రాజ్యాలవర్గాలు అభిప్రాయపడుతున్నవి.

ఉత్తమ వైద్యగ్రంథ రచయితకు సన్మానం

విజయవాడ, జూలై 7

"సామాన్య వ్యాధులు-నివారణ" అను విషయము మీద అఖిలభారత ప్రాతిపదికపై జరిగిన పోటీలో ఉత్తమ రచయితగా విజయవాడ వాస్తవ్యులు ఆంధ్ర ఆయుర్వేద బోర్డు అధ్యక్షులయిన డాక్టర్ పై. సూర్యనారాయణరావుగారిని నిర్ణయించుచూ భారత ప్రభుత్వంవారు వీరిని నిర్ణయమునకు సంతోషసూచనగా ఇండియన్ మెడిసన్ హౌస్ వారు అల్పాహార విందు ఏర్పాటుచేశారు

సభకు బోర్డు సభ్యులు, డాక్టర్ కంఠం పెట్టు విష్ణువర్ధనరావు అధ్యక్షత వహించారు.

మంగళగిరి సమితి ఎన్నికలపై దావా

మంగళగిరి, జూలై 6

జూన్ 19 వ తేదీన జరిగిన మంగళగిరి పంచాయతీ సమితి కోఆప్టర్లు చెల్లనేరవని తంగెళ్ళమూడి గ్రామ పంచాయతీ అధ్యక్షులు శ్రీ దావా ఆంజనేయులుగారు జిల్లా మున్సిఫ్ కోర్టులో దావా వేసినారు. ఎన్నిక చెల్లనేరవనటానికి కారణంగా (1) సమితి ఓటర్లైన వీరు కొండ గ్రామ పంచాయతీ అధ్యక్షులు సమితి కాంట్రాక్టరనీ (2) వెంకటపాలెం పంచాయతీ యతీ అధ్యక్షులుగావున్న శ్రీ కాసా పుల్లయ్య పేరు అసలు పేరుకాదనీ, ఆయన వ్యవహార నామం వెంకట్రామయ్య అనీ, ఓటర్ల లిస్టులో కూడా పుల్లయ్య అనివున్నందున ఆ పేరుగల వ్యక్తి ఇంకా మరి ఎవరో కాబట్టి ఈ ఎన్నిక చెల్లనేరదనీ చూపెట్టారు.

మొత్తం సమితి ఎన్నికల్లో అధికార కాంగ్రెసు అభ్యర్థిగా పోటీచేసి వోడిపోయిన జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ గుజ్జల గంగాధరరెడ్డిగారి తరపున ఈ దావా వేయబడ్డదని అంటున్నారు మంగళగిరి పంచాయతీసమితికి కమ్యూనిస్టుపార్టీ బలపర్చిన కాంగ్రెసులోని ఒక గ్రూపు అభ్యర్థి శ్రీ అన్నపురెడ్డి వెంకట్రామ రెడ్డిగారు సమితి అధ్యక్షులుగా ఎన్నికైనారు. (వి. వి.)

రాజమండ్రి

రాజమండ్రి కృష్ణారావుపేటలో జూలై 3 న నాటకసంస్థ "శ్రీ కన్నయ్య కళా విలాసం' సర్వసభ్య సమావేశం శ్రీ అడారి సాంబమూర్తి అధ్యక్షతను జరిగింది. దీనికి తక్కింది వారికో నూతన కార్యవర్గాన్ని నియమించారు. శ్రీయుతులు: అడారి సాంబమూర్తి (అధ్యక్షులు), పెదిరెడ్ల సుబ్బారావు (కార్యదర్శి), గోరు వీర్రాజు కొట్టాపు లక్ష్మణస్వామి, చింతలపూడి రామయ్య, వంక నాగేశ్వరరావు, తంబుడి అప్పారావు, శ్రీ మారిశెట్టి నాగేశ్వర రావుగారిని దర్శకులుగా నియమించారు. (వి.వి.)

శ్రీ నాగేశ్వరరావుకు గుంటూరులో పౌర సన్మానం

గుంటూరు జూలై 7

ప్రముఖ తెలుగు సినీ నటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావుకు గుంటూరు మున్సిపల్ కౌన్సిల్‌వారు మొన్న పాయంత్రం పౌర సన్మానం చేశారు

సభకు చైర్మన్ శ్రీ చేబ్రోలు హనుమయ్యగారు అధ్యక్షత వహించారు

'అదృశక్తి జక్కన్న' చిత్రం శతదినోత్సవం సందర్భంగా శ్రీ నాగేశ్వరరావు మొన్న ఉదయం గుంటూరుకు వచ్చారు

హనుమంతరాయ గ్రంథాలయ సందర్శన

శ్రీ నాగేశ్వరరావు మొన్ని విజయవాడలోని హనుమంతరాయ గ్రంథాలయం నూతన భవన నిర్మాణాన్ని ఎరిలించారు వారి వెంట శ్రీ పి. పుల్లయ్య శ్రీ కె శ్రీనివాసరావు (నవయుగ), శ్రీ ఎ వి సుబ్బారావు, (పి. వి పి) ప్రభృతులు కూడవున్నారు వీరికి శ్రీ రాజగోపాలంగారు స్వాగత మిచ్చి పూలమాలలు వేశారు.

జయసూర్య స్మృతి చిహ్నంగా హైద్రాబాద్‌లో హోమియో కళాశాల

రాజమండ్రి, జూలై 5

డా॥ జయసూర్యవల్ల మనకుగల అభిమానానికి చిహ్నంగా హైద్రాబాదులో ఒకహోమియో కాలేజీని ప్రభుత్వము, హోమియో వైద్యులూ జయసూర్య అభిమానులూ కలిసి నిర్మించాలని అఖిల భారత హోమియోఎతిక్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి డా॥ పోలాప్రగడ జనార్దనరావుగారు, డా॥ జయసూర్య మృతికి సంతాప సూచనగా జరిగిన ఒక సభలో పేర్కొన్నారు.

"శ్రీ జయసూర్య మరణంతో ఒక ప్రముఖ వైద్యుణ్ణే కాక నా ఆప్త మిత్రుని కూడా పోగొట్టుకోవడం నాకు మరింత బాధ అతని మరణం ప్రబంధ హోమియో ఉద్యమానికే తీరనిలోటు అభివృద్ధికర శాఖీయ రంగానికి తీరనిష్టం ఆయన నిరాడంబరుడు, స్నేహపాత్రుడు. ధైర్యశాలి, అభివృద్ధికాముక రాజకీయవాది, నిష్కపటి.

అతడు ప్రజలకు చేసిన సేవకు, ఉన్నత హోమియో వైద్య సేవకు చిహ్నంగా హైదరాబాదులో ప్రభుత్వం ఒక హోమియో కాలేజీ నిర్మించాలి, అందుకు ఆంధ్రప్రదేశ్‌లోని హోమియో వైద్యులు జయసూర్య అభిమానులు, మిత్రులు శ్రీప్రకృషి చేయాలి అప్పుడే జయసూర్యపట్ల మనకుగల నిజమైన ఆదరాభిమానాలను వెల్లడించినట్లవుతుంది' అని ఆయన అన్నారు.

రాజమండ్రి విజ్ఞాన ట్యుటోరియల్ కాలేజీలో పట్టణ హోమియోపతి వైద్యులు డా. ఎం రామకృష్ణారావు అధ్యక్షతను ప్రముఖ హోమియో వైద్యులు దేశభక్తుడు డా. జయసూర్య మరణానికి సంతాపసభ జరిపారు. (వి. వి.)

మంగళగిరి దొంగతనం కేసులో దొంగల అచూకీ

మంగళగిరి, జూలై 6

మంగళగిరిలో లారీయజమాని శ్రీ పసుపులేటి కోటయ్యగారి యింటిలో గత ఏప్రిల్ 24 న రాత్రి జరిగిన దొంగతనం గురించిన అచూకీ వరంగల్‌లో తెలిసింది ఈ దొంగతనంలో రు 17600 లు దొంకెం, 420 రూపాయల విలువగల బంగారపు నక్లెసు పోయినవి. ఈ దొంగతనానికి సంబంధించిన మంగళగిరి వ్యక్తులు యిద్దరిని సేమ నక్తారు జిలాలీలను వరంగల్లులోఅరెస్టుచేసి రిమాండులో వుంచారు. ఈ దొంగతనానికి సంబంధించిన మూడవవ్యక్తి పేరేకేసులో వరంగల్లుజైలులో వున్నాడు ఈ కేసునుగుంటూరు ఎ. యస్. ఐ. మంగళగిరి పోలీసువారు దర్యాప్తు జరుపుతున్నారు. (వి వి.)

తాతాకంపెనీకి రు. 24½ కోట్ల లాభం

బొంబాయి, జూలై 8

ఈ సంవత్సరం తాతా ఉక్కు కంపెనీకి 24 కోట్ల 44 లక్షల 18 వేల రూపాయలు లాభం వచ్చింది గత సంవత్సరం 22 కోట్ల 21 లక్ష 43 వేల లాభం వచ్చింది.

ఈ కంపెనీ గత సంవత్సరం 99 కోట్ల 53 లక్షల రూపాయల మేరకు వ్యాపారం చేయగా, ఈసంవత్సరం 110 కోట్ల 44 లక్షల మేరకు చేసింది.

ఈ సంవత్సరం హార్బి అలదుపరకు ఈ కంపెనీ సాధారణ వాటాపై అన్నివన్నులతో కలుపుకొని వాటాకు 12 రూపాయలు డివిడెండ్లను పంచింది. గత సంవత్సరం సాధారణ వాటాకు రు 11 ల డివిడెండు పంచింది.

కురగల్లులో కొట్లాట: ఒకరి మరణం

మంగళగిరి, జూలై

రేడియో

శనివారం, జూలై 11
శక 1886 ఆషాఢ 20

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం, ప్రసార విశేషాలు, 6-40 అం. వా. 6-45 శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం 6-55 సూక్తి ముక్తావళి 7-00 తె. వా. 7-15 సంగీతకీర్తన 7-30 వాద్యబృందం; 8-00 అం. వా 8-15 ప్రాణాలి 8-30 టి. ఆర్ సుబ్రహ్మణ్యం, 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 హై రిలే, 1-00 రేడియో కళాశాల, 1-30 వార్తలు-వ్యాఖ్యలు, 1-40 హిం. వా: 1-50 తె. వా: 2-00 తొమ్మరిల్లు 3-00 సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాం వా: 6-15 ప్రస్తుతాంశం 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె వా, 7-15 గ్రామస్థులకు, 7-30 నేటినాటక రంగం-ప్రసంగం; 7-40పల్లెపాట, 7-45నాటిక, 8-00 కల్పలత - శ్రోతలు కోరిన పాటలు, 8-30 డి. రిలే, 8-40 లలితసంగీతం 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆం. వా: 9-15 ఆంగ్లమున, 9-25 విరామసంగీతం 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము (డి రిలే). 11-00 అం. వా: 11-05 సమాప్తి - జన గణ మన.

హైద్రాబాద్ - ఏ

405.4 మీ (740 కిలోసై)

ఉదయం 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ; 6-40 అం. వా: 6-45 వి. వలె; 6-55 సూక్తిముక్తావళి 7-00 తె. వా; 7-15 సంకీర్తనం, 7-30 వీణ, 7-45 సుగంధసంగీత్, 8-00 అం. వా: 8-15 వి. వలె: 8-30 వి. వలె 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు: 1-00 రేడియో కళాశాల, 1-30 స్వరవల్లరి: వాద్య చిత్రం నిలయ విద్వాంసులు, 1-40 హిం. వా 1-50 తె. వా 2-00 హై. వి. వలె: 2-10 ఉ వా: 2-20 హై వి. వలె: 2-30 సమాప్తి

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు: 6-05 ప్రాం వా: 6-15 ప్రస్తుతాంశం: 6-20 నవరస (ఉర్దూ). 7-00 తె. వా: 7-15 గీత్, ఫజల్; 7-25 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ). 7-30 చిత్రసీమ, 7-45 మరో పెద్దమనుష్యుడు - నాటిక: 8-10 హై వి. వలె 8-30 రేడియో న్యూస్‌రీల్, 8-40 విరామసంగీతం; 8-45 ఈమానవు పాట 8-50 విరామసంగీతం 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం. వా: 9-15 ఉ. వా: 9-30 ధి రిలే, 11-00 అం. వా: 11-05 సమాప్తి-జన గణ మన.

హైద్రాబాద్ - బి

కడప

252.1 మీ (1190 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సాయంత్రం 6-00 నుండి రాత్రి 9-30 వరకు

39.42 మీ (3355 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

ఉదయం: 6-30 హై ఎ వలె: 7-45 సమాప్తి

49.02 మీ (6120 కిలోసై.)

8-00 హై. ఎ. వలె 9-00 సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మధ్యాహ్నం: 12-30 హై ఎ. వలె: 2-00 వాతావరణ సూచన, ఎస్. పద్మ, ఎస్. రాజకుమారి, 2-30 సమాప్తి.

సాయంత్రం: 6-00 హై ఎ. వలె 6-20 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తె. వా, 7-15 గ్రామస్థులకు 7-30 హై ఎ.వలె: 8-00 ఎస్ పద్మ. ఎస్. రాజకుమారి 8-30 హై ఎ. వలె, 9-15 ఆంగ్లమున, 9-25 విరామసంగీతం 9-30 హై. ఎ. వలె, 11-05 సమాప్తి - జన గణ మన

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోసై)

60.98 మీ (4920 కిలోసై)

ఉదయం: 6-40 అం. వా: 6-45 మంగళ గానం 7-00 తె. వా: 7-15 సుప్రభాతం: 7-30 మ. ఎ. వలె, 8-00 అం. వా: 8-15 సమాప్తి

211.3 మీ 1420 కిలోసై

41.90 మీ. 7160 కిలోసై

మధ్యాహ్నం: 1-00 మ. ఎ. వలె 1-30 అం వా: 1.40 గీతమంజరి; 1.50 తె. వా: 2-00 సమాప్తి.

211.3 మీ (1420 కిలోసై)

60.98 మీ (4920 కిలోసై)

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం 6-00 అం. వా 6-05 తెయిది కురిప్పుగా, 6-20 వాతావరణసూచన, స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లం). 6-30 కార్యక్రమ వివరణ (తమిళం); 6-35 వేణువు, 7-00 తె. వా: 7-15 సంగీతమాలా; 7-30 నాటిక, 8-00 మ. ఎ వలె; 8-30 ఎస్. త్రిపుర సుందరి, 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం. వా: 9-10 ఆంగ్లమున; 9-30 ఆంగ్ల ప్రసంగం, 9.40 విరామసంగీతం; 9-45 పాశ్చాత్య సంగీతం; 11-00 అం. వా: 11-05 సమాప్తి-జన గణ మన

రాష్ట్ర ఆహార వ్యవసాయ శాఖ సెక్రటేరియట్ హోదా త్వరలో పెంచుతామని మద్రాసు రాష్ట్ర ముఖ్యమంత్రి తెలియజేశారు.

* * *

ప్రైవేటు ఉపాధ్యాయుల కోర్కెలనివయం ప్రభుత్వం పరిశీలిస్తోందని కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ శంకర్ తెలియజేశారు.

మద్రాసులోని భారత సాంకేతిక విద్యాసంస్థ నిర్వహిస్తున్న పాత్ర

మద్రాసులోని భారత సాంకేతిక విద్యా సంస్థ ప్రథమ స్నాతకోత్సవం సందర్భంలో ఈ వ్యాసం ప్రచురింపబడుతున్నది ఈ స్నాతకోత్సవం ఈ నెల 11 వ తేదీన జరుగుతుంది దీనికి రాష్ట్రపతి అధ్యక్షత వహిస్తారు కొంతమంది పోస్టుగ్రాడ్యుయేట్ విద్యార్థులతో సహా పందమందికిపైగా విజ్ఞానశాస్త్ర వేత్తలు డిగ్రీలు పుచ్చుకుంటారు.

ఈ నెల 11 వ తేదీన జరిగే భారత సాంకేతిక విద్యా సంస్థ ప్రథమ స్నాతకోత్సవంలో పోస్టుగ్రాడ్యుయేట్ విద్యార్థులు, విజ్ఞాన శాస్త్రవేత్తలు మొత్తం వందమందికిపైగా పట్టభద్రులౌతారు. రాష్ట్రపతి అధ్యక్షత వహించే ఈ స్నాతకోత్సవంలో, త్వరితగతిన అభివృద్ధిచెందుతున్న ఈ సంస్థ చరిత్రలో ప్రధాన మట్టానికి చేరుకోటం అవుతుంది. 1959 జూలై 30 నుంచి ఈ యేడు దాదాపు అదే తేదీవరకూ ఈ సంస్థ వేగంగా అభివృద్ధి చెందింది అటువంటి అభివృద్ధిని సాధించటానికి వీలయ్యే రీతిగానే ఈ సంస్థను యేర్పాటు చేశారు.

మద్రాసులోని ఈ భారత సాంకేతిక విద్యా సంస్థను, వైజ్ఞానిక పరిశోధన, పారిశ్రామిక వ్యవహారాల మంత్రిగా అప్పుడు పని చేస్తున్న ప్రొఫెసర్ హుమయూన్ కబీర్, ఎ. సి కాలేజీకి కేంద్రదర్శి పరిశోధన సంస్థకూ మధ్యవున్న భాగీస్థలంలో, ప్రారంభోత్సవం జరిపారు, ఆ స్థలం చెట్లతో నిండి వుండి, అడవులే కనబడేవి. అటువంటి స్థలంలో ఈ బడేళ్లలోనూ ఒక పెద్ద విద్యా సంస్థ యేర్పడి, దానిచుట్టూ ఒక పట్టణం రూపొందింది, ఈ పట్టణాన్ని వర్ణిస్తూ ముంత్రి విజ్ఞాన శాస్త్రం సాంకేతిక విద్యావృద్ధికి విజ్ఞానాభివృద్ధికి" అంకితమైన నగరం అని దీన్ని గురించి చెప్పారు.

వైజ్ఞానిక నిధ్బంది విషయంలో యుద్ధానంతరం భారతదేశంలో యేర్పడిన అవసరాలను తీర్చటానికి, విజ్ఞానశాస్త్రం, సాంకేతిక విద్య విషయంలో ఉన్నత విద్యను" సమకూర్చటానికి ప్రాంతీయ ప్రాతిపదికమీద యేర్పాటు చేయబడిన ఐదు ఉన్నత సాంకేతిక విద్యాసంస్థల మద్రాసులోని ఈ భారత సాంకేతిక విద్యాసంస్థ ఒకటైవుంది. అరంభంలో ఈ సంస్థను కాత్కాలికంగా ఏ. సి కాలేజీ అఫ్ టెక్నాలజీలోనూ, కేంద్ర దర్శనరిశోధన సంస్థలోనూ యేర్పాటుచేశారు. ఈ 930 యకరాల స్థలాన్నీ మద్రాసు ప్రభుత్వం యిచ్చింది. ఈ సంస్థకు దగ్గరలోనే ఏ సి కాలేజీ అఫ్ టెక్నాలజీ, గిండీ ఇంజనీరింగ్ కాలేజీ తవుతాదుల పరిశోధనా కేంద్రం, కేంద్ర దర్శ పరిశోధన సంస్థ వున్నాయి. దక్షిణ భారతంలో యివన్నీ కలిసి, ఏదో ఒక రోజున అతి పెద్ద సాంకేతిక విద్యా సంస్థల సమదాయంగా రూపొందకమానవు

అరంభంలో సొసైటీగా రిజిస్టరు చేయబడిన ఈ సంస్థను 1961 వ సంవత్సరపు పార్లమెంటు చట్టంక్రింద, "భారతీయ ప్రాముఖ్యంగల సంస్థగా" ప్రకటించారు, అండర్ గ్రాడ్యుయేట్ శిక్షణకూ, పోస్టు గ్రాడ్యుయేట్ ఉన్నత విద్యకూ, సివిల్, కెమికల్, ఎలెక్ట్రికల్, మెకానికల్, మెటలర్జికల్, ఇంజనీరింగ్‌లో పరిశోధనలకూ, ఈ సంస్థలో సౌకర్యాలున్నాయి. ఈ సాంకేతిక విభాగాలే కాకుండా, దీనిలో వ్యాకరణాది శాస్త్రాలు, గణితశాస్త్రం, లౌకిక విజ్ఞానశాస్త్రం, రసాయనిక శాస్త్రం, అప్లయిడ్ మెకానిక్స్‌మొదలైన సివిల్ బోధించేందుకు సౌకర్యాలుగూడా వున్నాయి ఈ సంస్థలో అండర్ గ్రాడ్యుయేట్ తరగతులలో బడేళ్ళ కోర్సులకు యేడాదికి 300 మంది విద్యార్థులనూ పోస్టు గ్రాడ్యుయేట్ స్థాయిలో ఎం. ఎస్ ఏ ఏ, హెచ్ డి మొదలైన వాటికి 500 మంది విద్యార్థులనూ ప్రవేశపెట్టుకుంటారు.

లక్ష్యం, ప్రగతి

ఈ సంస్థను పూర్తిగా అభివృద్ధి పరచినపుడు దీనిలో 1300 మంది అండర్ గ్రాడ్యుయేట్లూ, 500 మంది పోస్టు గ్రాడ్యుయేట్లు పరిశోధనలు జరిపేవారూ వుంటారు ఈసంస్థలో విద్యార్థులూ, బోధక నిధ్బంది అక్కడేవుండాలి, సాంకేతిక విద్యా సంస్థను అభివృద్ధిపరచినపుడు దీనిలో విద్యా బోధనకు ఉద్దేశించిన భవనాల వైశాల్యం సుమారు 8 లక్షల చదరపుఅడుగులు వుండగలదు. దీనికి పది హాస్టల్ బ్లాకులు ఉంటాయి వీటిలో 2000 మంది విద్యార్థులు వుండవీలౌతుంది. నిర్బంధికొరకు ఒక హాస్టల్ 1100 వసతి గృహాలు వుంటాయి. సుమారు 80 వేల దాకా అనాథావుంది అన్నిహంగులూ కలిగిన పట్టణం. యిక్కడ నిర్మించబడుతుంది దీని నిర్మాణం కొంతకాలంలో పూర్తవుతుంది. వీటన్నిటికింద రూ 987 99 లక్షలు ఖర్చవుతుందని అంచనా.

నిర్ణీత కార్యక్రమ ప్రకారం నిర్మాణ కృషి కొనసాగుతున్నది. విద్యా బోధనకు ఉద్దేశించిన భవనాల నిర్మాణం పూర్తయింది. ఎమ్మినిస్ట్రేషన్ భవనం, లైబ్రరీ భవనం చతుర్థ పంచవర్ష ప్రణాళికా కాలంలో పూర్తవుతాయి ఈ సంస్థలో ప్రత్యేకంగా పేర్కొనవలసింది బహిరంగ ప్రదర్శనశాల. గ్రీకుక్రీడల ప్రాంగణం, ఆర్టోమన్ నాటకశాలారీతిలో దీన్ని నిర్మించారు. దీనిలో 5 500 మంది ప్రేక్షకులు కూర్చోటానికి స్థలముంది. దీనిలో రంగస్థలం చాలా పెద్దది.

ప్రత్యేక లక్షణాలు

ఈ దేశంలో తెలుపబడిన సాంకేతిక విద్యా సంస్థలలో యిది మూడోది అయినప్పటికీ, దీనిలో అరంభంలోనేపరాసరిన బడేళ్ళ కోర్సులను ప్రారంభించారు. అప్పటినుంచీ దేశంలో ఇంజనీరింగు విద్యకు బడేళ్ళ కోర్సులను ఏర్పాటు చేయటమే పరిపాటి అయింది ఇక్కడ 'కాండ్వెచ్ పద్ధతిన" విద్యార్థులపై ఒక పారి పైద్రాంతిక బోధన, రెండోదారి కర్మాగారాలలో శిక్షణ. ద్వివిధ శిక్షణను యిస్తుంటారు. దీనిమూలంగా విద్యార్థులు, ఈ సంస్థను విడిచిన తర్వాత పరిశ్రమలో పనిచేస్తుండగా పొందవలసిన పునశ్చరణ శిక్షణను యిప్పుడే పొందగల్గుతారు.

మరో ముఖ్య లక్షణ మేమంటే, ఈ సాంకేతిక విద్యాసంస్థలో యాంత్రిక విజ్ఞాన బోధనకు ప్రత్యేక ప్రాముఖ్య మిస్తారు జర్మనీలో విజ్ఞానశాస్త్ర విషయాల పరనంలో యంత్రాలకు సంబంధించిన విజ్ఞాన శాస్త్రాలకే ప్రాధాన్యం యివ్వబడటమే ప్రధానలక్షణం కాబట్టి, యిక్కడగూడా వీటికే ప్రాముఖ్యం లభించడం సహజమే. ఇదేవిధంగా పశ్చిమ జర్మనీలో ఎంతో అభివృద్ధిని సాధించిన పరికరాలకు సంబంధించిన సాంకేతిక విద్య విషయంలో ఈ సంస్థలో స్వల్పకాలంలో ప్రత్యేక నిపుణ్యాలు కలుగజేయబడుతాయి పరికరాలపాంకేతికవిద్య పరిశోధనశాలను పశ్చిమజర్మనీనుంచి వచ్చిన పరికరాలతో యేర్పాటు చేస్తున్నారు. స్వల్ప కాలంలో యిది పూర్తి కాగలదు.

మహాత్మాగాంధీ చెప్పినట్లుగా"విజ్ఞానమన్నది ప్రజల సొత్తు" అన్న లక్ష్యసాధనమే ఈ సంస్థ ఆదర్శం అనిజర్మన్ ఫెడరల్ రిపబ్లిక్ అధ్యక్షుడు, ఈ సంస్థకు శంఖుస్థాపన చేస్తూ చెప్పాడు.

'వైజ్ఞానిక' సాంకేతిక విజ్ఞానాన్ని మానవుని అందుబాటులోకి తీసుకురావటానికి లోకు, శాంతి, అభ్యుదయ సాధనకు మానవునకు విజ్ఞాన శాస్త్రం ఉపయుక్తం కావాలనే లక్ష్యాన్ని ఈ సంస్థ త్వరలోనే పాటించగలదని అనిపించవచ్చును.

టంగుటూరులో పంచదార కొరత

టంగుటూరు, జూలై 4

నిత్యావసర వస్తువులలో ఒకటైన పంచదార కొరకు యీ నాటికీ టంగుటూరు ప్రజలు కటకట పడుచున్నారు. అసలు 6 నెలలుగా యీ గ్రామంలో పంచదార సంపినే ఆంటూ జరగడమే లేదు. యధావిధిగా వచ్చేకోటాలను వర్తకులు ఏమిచేస్తున్నారో తెలియదు. ఈ పరిస్థితిపై స్థానిక రెవిన్యూ ఇన్‌స్పెక్టరు ఒంగోలు తహశీల్‌దారు వహించిన ఉదాసీనపై తిరిగి ప్రజలు నిరసిస్తున్నారు.

పై పరిస్థితిని, సమీక్షిస్తూ స్థానిక బి యల్, టి. డి. కంపెనీ నిధ్బంది సుమారు 70 మంది ఒక విజ్ఞాపన పత్రమును సంతకములుజేసి, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ పి. బలరామిరెడ్డి గుంటూరుజిల్లా కలెక్టరు, ఒంగోలు తహసిల్దారుకు యీనెల 3వ తేదీన పంపారు

దాదాపు 8000జనాభాగలిగిన యీగ్రామంలో గుర్తింపు కార్డుల వద్దతిని వెంటనే ప్రవేశపెట్టినచో పరిస్థితి కుదుటపడగలదని ప్రజలు భావిస్తున్నారు

పెండ్లికానుక

తూర్పుగోదావరిజిల్లా అమలాపురంతాలూకా కేశనకుర్రు గ్రామంలో శ్రీ గాదిరాజు సూర్యనారాయణరాజుగారి సోదరుడు శ్రీ తాతరాజుగారి వివాహం జూలై 2 న కేశనకుర్రులో జరిగింది. ఆ సందర్భంలో సూర్యనారాయణరాజుగారు పెండ్లికానుకగా తాలూకా కమ్యూనిస్టు కమిటీకి రు 58/-లు యిచ్చారు.

పిఠాపురంలో 'శ్రీ సూర్యరాయ ఆర్ట్సు' ప్రారంభం

పిఠాపురం, జూలై 6

ఆంధ్రలోక కళాప్రపూర్ణ కీ॥ శే॥ పిఠాపురం మహారాజావారిసంస్మరణార్థం ఏర్పాటైన సాంస్కృతిక సంస్థ 'శ్రీ సూర్యరాయ ఆర్ట్సు"కు జూలై 3 వ పిఠాపురంలో ప్రారంభోత్సవం జరిగినది.

సభకు శ్రీ బాలాంత్రపు వెంకటరావుగారు అధ్యక్షత వహించారు. శ్రీ గండికోట జోగినాథం, శ్రీ మొక్కపాటి నరసింహశాస్త్రి గార్లు వేదిక నలంకరించారు.

శ్రీ జోగినాథంగారు 'శ్రీ సూర్యరాయ ఆర్ట్సు" ను ఆవిష్కరించి, ఈ కళా సంస్థ సంస్థాపన అత్యంత హర్షదాయకమనీ, సాహిత్య సంగీత, నాటకాది కళలకు, వారు చేసిన సేవను కాళ్యతంగా సంస్మరించ చేసేందుకు ఉపకరమైన రూపమనీ అభివర్ణించారు, శ్రీ కృష్ణ దేవరాయల తరువాత ఆంధ్రభాషా పోషణకు ఇంతగా కృషిచేసినవారు ఎవరూ లేరని ఉద్ఘాటించారు. అనాటినటనారీతులగూర్చి నాటకమల గూర్చి, నటులనుగూర్చి సభకెక్కి వర్ణించి 'శ్రీ సూర్యరాయ ఆర్ట్సు" అభివృద్ధికి అందరూ తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ మొక్కపాటివారు ఉన్నంతవరకు ఆంధ్ర సాహిత్యం ఉన్నంతవరకు వారి సేవ మరువరాని దన్నారు.

రాజకీయ సభలకేగాని సాహిత్య సభలకు హాజరుగాని ప్రజలు నేటిపరిస్థితులలో తీసభకు ఇంత ఉత్సాహంగా, పిందుగా ఉండడం ఎంతో సుభసూచక మన్నారు.

శ్రీయుతులు దానరిలక్ష్మణకవి, రావుగోపాలరావు, శ్రీగోనెల వీరాస్వామి మునిసిపల్ వైస్ చైర్మన్ శ్రీ కుక్కుటేశ్వరరావు, శ్రీ కె ఎల్. కాంతారావు గార్లుకూడా మాట్లాడారు, శ్రీ ఎం ఎల్. నరసింహం, శ్రీ ఆర్. ఎస్ శర్మ (పిఠాపురం సోదరులు) తమ గానంతో సభికులకు అమితానందం చేకూర్చేరు. వివిధ ఔత్సాహిక నాటకసంఘములు ప్రముఖులు జర్చిన అనేక సందేశాలను శ్రీ స్వామి చదివి వినిపించారు. శ్రీ వద్దాది సూర్యనారాయణమూర్తి వందన సమర్పణతో సభ ముగిసింది.

ఆంధ్రప్రదేశ్ వసతిగృహ నిర్వాహకుల తీర్మానాలు

విజయవాడ, జూలై 7

విజయవాడలో శ్రీ వేమూల కూర్యయ్యగారి అధ్యక్షతను ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు కులాల, షెడ్యూల్డు తెగల, ఆర్థికముగా వెనుకబడిన వర్గముల సాంఘిక సంక్షేమ సంఘ (రిజిస్టర్డు) కార్యవర్గ సమావేశం మొన్న జరిగింది.

సామూహిక సంక్షేమ సంస్థలను, సమితులు, పరిషత్తుల అధ్యక్షులనుండి తగ్గించి పూర్వపు మోస్తరుగా కలెక్టరు, రైల్వేక్టరుగార్ల ఆజమాయిషీలో ఉంచవలసిందిగా ప్రభుత్వమువారిని కోరుచూ తీర్మానించారు. బోర్డింగు గ్రాంటు రు 15 నుండి 30 లకు పెంచవలసినదనీ, 1964-65 బోర్డింగు గ్రాంటు జూలై 20 వ తేదీలోపల ముందుగా చెల్లించునట్లు ఉత్తర్వులు జారీచేయవలసినదిగాకూడా తీర్మానించారు.

నెల్లూరుజిల్లా సర్కిల్ రిక్రేషన్సు ఆఫీసరు శ్రీ యం. రామిరెడ్డి నెల్లూరునుండి మెదక్ జిల్లాకు బదిలీ అయి వెళ్తున్న సందర్భంలో నిన్న సాయంకాలం ఆయనకు నవయుగం ఎత్తిక ఆఫీసులో నెల్లూరుజిల్లా జర్నలిస్టు అసోసియేషన్‌వారు వీడ్కోలు యిచ్చారు. (వి. వి)

వ్యవసాయంలో ఐసోటోపు వినియోగం

ప్రాణులపై రేడియో ధార్మిక శక్తివల్ల కలిగే దుష్ఫలితాలు అందరికీ తెలిసినవే. విషం తింటే మనిషి మరణిస్తాడన్నమాట ఎంత నిజమో రేడియో ధార్మికశక్తి నబిత సృష్టికి అపాయకరమైం దన్నమాట కూడా అంతే నిజం అయితే యీనాడు విషాలను మందులు తయారీలో విస్తారంగా ఉపయోగించి మానవుని వ్యాధులను నివారిం చడానికి వాడుతున్నారు. అలా వాడటంలో విషం మోతాదు మాత్రం మిందకుండా తగు జాగ్రత్త వహిస్తున్నారు, గామా కిరణాల విషయం కూడా ఇంతే ఈ కిరణాలు ఒక మోతాదులో ప్రాణులకు మిక్కిలి ప్రమాదకరమైనవి. వాటిలో అనేక జీవమే లేకుండా చేస్తాయి. కాని మరియొక మోతాదులో వాడితే అవి ప్రాణుల అంగ నిర్మాణాన్ని వృద్ధివరచ గడగుతాయి.

గామా కిరణాలను ఉపయోగించి వ్యవసాయ రంగంలో చాలా మంచి ఫలితాలు పొందవచ్చు. హాస్కోవద్దగల సాపుకుస్కీ ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రంలో విత్తనాలను రేడియో ధార్మిక శక్తితో సంస్కరించి మూడు వసంత కాలాలపాటు వరుసగా నాడగా అలా వెడబడ్డ విస్తీర్ణంలో పండిన మొక్కజొన్న పంట వాటి ప్రక్కనగల పొలాల్లో కంటే 18 మోతలు 20 శాతం అధికంగా వుంది.

ఉజ్బెకిస్తాన్‌లో రైతులు ప్రతి విత్తనాలను రేడియో ధార్మిక శక్తితో సంస్కరించి ప్రయోగాత్మకంగా వాడి చూడగా హెక్టారు (రమారమి 2½ ఎకరాలు) కు నాలుగు మెట్రిక్ సెంట్‌నర్ల (అంటే 400 కిలో గ్రాములు) పంట అధికంగా పండింది.

దీనినిబట్టి గామా కిరణాల ఉపయోగం వల్ల పంటల దిగుబడి హెచ్చుతుందని తేలింది మాస్కోవద్దగల ప్రయోగ క్షేత్రాల్లో చేయబడ్డ పరిశీలనవల్ల గామా కిరణాలు మొక్కజొన్నలో గల ప్రొటీన్ పదార్థాన్ని అధికం చేస్తాయని కూడా తెలియవచ్చింది. ఇవి కొంత పంచిదే కదామరి ఇందువల్ల మొక్కజొన్నలలో పోషక ఆహారం ఎక్కువ అవుతుంది. మొక్కజొన్న బలవర్ధకమైన ఆహారమవుతుంది. ఈ కిరణాల ఉపయోగంతో ఉజ్బెకిస్తాన్‌లో పండించిన ప్రత్తితో అదనంగా నాణ్యమైన సంబ్రత్తి లభించింది.

విత్తనాలను నాటేముందు రేడియోధార్మిక శక్తితో వాటిని పెద్దపెట్టున సంస్కరించే ప్రయత్నం పోలియట్ యూనియన్‌లో ఈ సంవత్సరం మొట్టమొదట సాగిగా జరుగుతూ వుంది. ఇందుకై యంత్ర సామగ్రిని తయారు చేస్తున్నారు రకరకాల విత్తులకు రకరకాల సామగ్రి తయారవుతున్నది. ప్రయోగశాలలో నాడే నమూనా యంత్రాలు మొదలు పెద్దపెద్ద వ్యవసాయ క్షేత్రాలలో ఉపయోగించడానికి భారీ యంత్రాల వరకు అనేక రకాలని తయారవుతున్నాయి.

నినా బెరెడినా

రాయి, అన్ని టికీ ఉపయోగపడేవి కూడా తయారు చేయబడతాయి, ఇవి క్షేత్రాలలో పెద్దపెట్టు ప్రయోగాలకు బాగా పనికొస్తాయి విత్తనాలను గామా కిరణాలతో సంస్కరించిన తక్షణమే విత్తనట్లయితే రేడియో ధార్మిక శక్తి గుణం బాగా నిస్తుందని సోవియట్ శాస్త్రజ్ఞులు చెబుతున్నారు.

రేడియో ధార్మిక శక్తికాక అన్వేషకాలపులను కూడా ఉపయోగించి వ్యవసాయోత్పత్తిని అధికం చేయవచ్చు. నేలలో ప్రవేశ పెట్టబడి పనముచే జీర్ణం చేసుకోబడే రేడియో ఐసోటోపును ఒక పద్ధతి ప్రకారం సంస్కరించినట్లయితే దానిని సులభంగా కనుగొనవచ్చు ననిపిస్తోంది. అదికాక టూసారమును పరిశీలించేందుకు సాంప్రదాయకమైన పద్ధతులకంటే "రేడియో ఆటోగ్రాఫ్" పద్ధతి రెండు మొదలు మూడు రెట్లు అచ్చితమైంది. ఈ పద్ధతిని వినియోగించటానికై దేశమంతటా వ్యవసాయ-రసాయన ప్రయోగశాలలు నెలకొల్పబడుతున్నవి. ఇందువల్ల ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలలో సామూహిక క్షేత్రాలలో రసాయనిక ఎరువులను మరింత ఫలితమిచ్చేవిధంగా వాడటానికి అవకాశం కలుగుతుంది.

శ్రీ పేర్నాడు గోపీకృష్ణగారు మొదటి శ్రేణి అధికారాలతో మద్రాసు నగరంలో స్పెషల్ ఆనరరీ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటుగా నియమింపబడినారు.

క్రీడలు

చీరాల బి. ఎల్. టి. డి. కంపెనీలో అగ్నిప్రమాదం జరుగలేదు

అర్యా,

5-7-64 విజయవాడ నుండి వచ్చే ఒక దినపత్రిక (ఉదయంసంచిక) 10 వ పేజీలో, చీరాల బి యల్ టి డి. కంపెనీలో రూ 32 000 ల పొగాకు బేళ్లదగ్ధం" అదే శీర్షికతో ఒక వార్తను ప్రచురించారు అందులో అగ్నిప్రమాదము సంభవించి పొగాకు బేళ్ళు దగ్ధమైనట్లున్నూ, బూడిదై పోయిన బేళ్ళ జరీదు అంచనాగూడా వేసి వ్రాయబడివుంది. వాస్తవమేమిటంటే, చీరాల బి యల్.టి డి కంపెనీ గిడ్డంగులలో 'అగ్నిప్రమాదం' అంటూ జరిగి నదిలేదు 'బూడిద్రై ' పోవటమనేది అంత కన్నా లేదు వాస్తవం దిగువవిధంగా మాత్రమే జరిగినది.

చీరాల బి యల్ టి డి కంపెనీలోని 88 వ నంబరుగల పొగాకు గిడ్డంగిలో ఒక ఉదయం తలుపులు 1వేసరికి గిడ్డంగి అంతటా నేలమీదనుండి పైకి తీవ్రమైన వేడిపోయినట్టు అనిపి, పొగగా రావటం గమనించడంతోడనే వెంటనే దాని నణదటానికి, అగ్నిమాపకదళం పిలిపించడంతోడే, కొన్నిబేళ్లు నవవడినవి, ఈ గిడ్డంగిలోని పొగాకుబేళ్ళు యీ సీజను ప్రారంభములో కొనుగోలుచేసిన సరుకుతో నిల్వచేసి వుంచారు. బేళ్ళు బాగా ఎత్తుగా పేర్చివుండటం ఎక్కువ రోజులు నిల్వవుంచటం కారణంగా అడుగు బేళ్లలో విపరీతమైన వేడి పుట్టింది దీనికితోడు వారంరోజుల నుండి వర్షాలు కురుస్తుండడం వలనను, గిడ్డంగి కప్పు నుండి (కప్పు సరిగాలేదు) అక్కడక్కడ బేళ్ల మీద వాన చినుకులు పడినవి. బాగా వేడి ఎక్కివున్నపొగాకు బేళ్ల మీద ఒకటొకటిగా నీటి బిందువులు పడేసరికి అడుగు బేళ్లనుండి గమ్మున పొగ (పొగలాంటి ఆవిరి) రావడం జరిగినది. కొన్ని పొగాకు బేళ్ల నలగా చీకు చీకుగా మారి ఉడికి చెడిపోయాయి ఈ గిడ్డంగిలోని పొగాకు ఇంకా ఎక్కువ రోజులు యిలానే నిల్వ వుంచితే మొత్తం చెడిపోతుందనే భయంతో గిడ్డంగి మొత్తాన్ని బాగుచేసి బేళ్లను పరుచూసి బి యల్ టి డి. దిపోకు పంపించి పనిచేయిస్తున్నారు. ప్రమాదం జరిగిన గిడ్డంగిలో చాల రోజులనుండి కార్మికులు పనిచేయటంలేదు. కరెంటు పొరపాటు కూడా ఏదీ జరగలేదు ఈ గిడ్డంగిలో జరిగిన ప్రమాదానికి కారణంగా ఇక్కడి మేనేజమెంటు వారి అభిప్రాయం కూడా తీసికొని నేను యీ లేఖ వ్రాస్తున్నాను.

అందువలన చీరాల బి. యల్ టి. డి కంపెనీ గిడ్డంగులలో అగ్నిప్రమాదమూలేదు. దగ్ధమైన బేళ్లు బూడిదకావటమూ జరుగలేదు.

విజయవాడలోఅగ్నిప్రమాదాలకుకారకులైన దుడుగీడులను ఇంకా బహిర్గతం చేయని సందర్భములో, ఎవరికి తోచిన విధముగా వారు ప్రచారము చేస్తున్నప్పుడు, పై విధమైన తేలికపాటి వార్తలు సంపిందటంవలన ప్రజలలోని గందరగోళం మరింతగా పెంచటమే జరుగుతున్న నా అభిప్రాయముతో ఎవరైనా ఏకీభవించుతారని అనుకుంటున్నాను.

ఇట్లు,
పెదవల్లి శ్రీరాములు,
బి యల్. టి. డి. కంపెనీ
వర్కర్సు యూనియన్
ప్రధాన కార్యదర్శి, చీరాల

సక్కలకాల్వ వంతెన రిపేరీ

అర్యా,

పశ్చిమ గోదావరిజిల్లా నర్సాపురం తాలూకాలో కోడేరు, మారుపేరులమధ్య సక్కలకాల్వ కున్న వంతెన కూలిపోయిన కారణంగా తాడేపల్లిగూడెం - కోడేరు, భీమవరం - కోడేరు బస్సులు కోడేరుకు 5 మైళ్ళదూరములోనున్న సక్కలకాలవ వరకూ మాత్రమే వచ్చుచున్నవి.

గత సంవత్సరము ఏప్రిలరినుండి నర్సాపురం-కోడేరు పెనుమదం మీదుగా నడిచే బస్సులను వరాలు ప్రారంభించిన వెంటనే అంటే గత జూలైలో రోడ్డు పాడయిపోయిన కారణంగా ఆర్. టి సీ వారు ఆపుచేశారు.

నర్సాపురం - కోడేరు, వయామార్టేరు రూటులోవున్న సక్కల కాలవ వంతెన పడిపోయిన నాటినుండి నర్సాపురం - కోడేరు, భీమవరం-కోడేరు బస్సులుకొన్ని పెనుమదం, పేమవరంల మీదుగా నడుపుచున్నారు.

ఈ సంవత్సరం వర్షాలు ప్రారంభించిన నాటినుండి యీ బస్సులుకూడా తిరగడం మానివేశాయి

ప్రతిరోజూ కోడేరురేవు దాటివచ్చు వందలాది ప్రయాణీకులు ప్రయాణ కౌశర్యములేక నానాఅవస్థలు పడుచున్నారు

అదంట, పేమవరం, కొండమంచిలి, కోడేరు, నడిపూడి మొదలగు ఎన్నో గ్రామాల ప్రజలు తాలూకా ముఖ్యపట్టణానికి వెళ్ళాలన్నా, తదితర పనులకై యితరచోట్లకు వెళ్ళాలన్నా ఎంతో ప్రయాస పడవలసి వస్తున్నది

కోడేరు నుండి పెనుమదం మీదుగా భీమవరం, నర్సాపురం బస్సులు తిరుగుచున్నట్లయితే ప్రజలకు అంత ప్రయాసలేకపోయేదేమను

అయితే పాలకొల్లునుండి అదంట వరకూ వున్న పదిమైళ్ళరోడ్డు పాడైపోయిన కారణంగా ఇప్పుడు బస్సులను త్రిప్పటానికి ఆర్ టి. సి వారు అంగీకరించుటలేదు

గత సంవత్సరంనాటికే పాడైపోయిన ఈ రోడ్డు యీనాటి వరకూ బాగుపయ్యలేదు. కాంట్రాక్టరు కొద్దిగా కంకర తెచ్చి రోడ్డుపక్క గుట్టలు కట్టాడు ప్రాథమికంగా రోడ్డుకు తెరటాలలా పడిన గోతులను పూడ్చు కారేమో అనుకొన్నాము. కాని గోతులు క్రిందకు దిగాయి కంకర గుట్

రంగు వివక్షతా వ్యతిరేక ప్రదర్శనలతో కామన్వెల్తు ప్రధానుల సభ ప్రారంభం

దక్షిణాఫ్రికాపై ఆంక్షలు విధించాలని నినాదాలు

లండన్, జూలై 8

నేడు లండన్‌లోని మార్లబరో భవనంలో కామన్వెల్తు ప్రధాన మంత్రుల సమావేశం కొద్ది క్షణాలకు ప్రారంభ మవుతుందనగా పెద్ద పెట్టున, జాతివివక్ష నిరసన ప్రదర్శనలు జరిగాయి.

17 కామన్వెల్తు దేశాల ప్రతినిధులు నేడిక్కడ సమావేశమై ప్రపంచ రాజకీయ, ఆర్థిక సమస్యలపై చర్చ ప్రారంభించారు. ఈ సమావేశం ఒక వారం రోజులపాటు కొనసాగుతుంది.

జాతి వివక్షను నిరసిస్తూ జరిగిన ఈ ప్రదర్శనకు బ్రిటిష్ పార్లమెంటు లేబరుపార్టీ సభ్యులు బార్బరాకాసిల్ నాయకత్వం వహించింది. జాతి వివక్షను ఈ సమావేశం చర్చించాలనికోరుతూ ఈమె బ్రిటిష్ ప్రధాన మంత్రికి ఒక మెమోరాండం సమర్పించింది.

దక్షిణాఫ్రికాకు సైనిక సామగ్రిని, ఆయుధాల సప్లయిని కామన్వెల్తు సభ్యులందరూ ఆపివేయాలని, రాజకీయ మైదీలందరినీ తక్షణమే వదలిపెట్టాలని దక్షిణాఫ్రికాలో కొనసాగుతున్న నిజమైన రాజకీయ విచారణలను విడనాడాలనికోరాని ఈమె తాను సమర్పించిన మెమోరాండంలో సూచించింది.

బ్రిటిష్ లేబరిష్టుపార్టీకి చెందిన కొంతమంది సభ్యులు కూడా కామన్వెల్తులో వర్ణ వివక్ష అంతమొందాలి అని రాసినబ్యానర్‌ను పట్టుకొని ప్రదర్శనలు చేశారు.

దక్షిణాఫ్రికాకు వ్యతిరేకంగా బి. రా. నమోదించే అంశాలన్నింటిని సమర్థిస్తూ, దక్షిణాఫ్రికాకు అయుధాల ఎగుమతిని నిషేధించాలన్న వినాదాలు రాసివున్న అట్టలను ప్రదర్శకులు ధరించారు.

నైగీరియా దేశస్థుల ప్రదర్శన

కామన్వెల్తు ప్రధానమంత్రుల సమావేశానికి రావడం ప్రారంభించేముందు కొంతమంది నైగీరియా దేశస్తులు ప్లేకార్డులు ధరించి మార్లబరో భవనంముందు ప్రదర్శనలుచేశారు

నైగీరియా ప్రధాన మంత్రిని గేలిచేస్తూ 'నైగీరియాతీలుబొమ్మ' ఓ.ఎయు. (ఆఫ్రికా ఐక్యతకు సంస్థ)కు ముందు అధికారం దక్కలేక్కో" అని రాసిన ప్లేకార్డులను వారు ప్రదర్శించారు. నైగీరియా ప్రధాన మంత్రి అబూబాకర్ తఫావా బలేవారాకు భవనం ముందుకు రావడంతోనే ప్రదర్శకులు గేలిచేసి అసహ్యం చేశారు. మిగతా సమయంలో ప్రదర్శన క్రమశిక్షణతో శాంతియుతంగా జరిగింది.

పోలీసులగం ఈ భవనం గేట్లముందు అడ్డుగా నిలుచుని ప్రదర్శకులను వెనక్కు నెట్టివేసింది.

ఈ ప్రదర్శకు లొకరు అరడుగుల దిష్టిబొమ్మ నొకదానిని సమావేశ ప్రతినిధిగా తీసుకు వెళ్లారు. 'దక్షిణాఫ్రికాలో ఒక వ్యక్తి ఒకేవోటు వలెనే ఇది అని రాసివున్నఅట్టను ఆ బొమ్మకు కట్టారు.

ఈ దిష్టిబొమ్మను ఎంపైర్ కాయలిస్టుల తీగ సత్యబోధకు మోసుకవచ్చారు. పోలీసులు ఈ దిష్టిబొమ్మను మార్లబరో భవనం ఆవరణదాటి లోనికి వెళ్లనియలేదు.

ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన బ్రిటిష్ ప్రధాని డగ్లస్ హోం 1962 సెప్టెంబరు నుండి ప్రథమంగా కామన్వెల్తు ప్రధాన మంత్రుల సమావేశానికి విచ్చేసిన ప్రధానులకు మార్లబరో భవనంలో స్వాగత మిచ్చారు.

ఈ సమావేశానికి బ్రిటిష్ ప్రధాని హోం ముందుగా వచ్చారు. ఆయన వెంటనే సిర్రాలియోన్ ప్రధానమంత్రి అల్హజ్ మార్గాయి వచ్చారు.

నేడు ఎజెండాను ఆమోదించిన తరువాత సూతనంగా ఆవిర్భవించిన స్వతంత్ర మలావి దేశ ప్రధాన మంత్రిని కామన్వెల్తు ప్రధాన మంత్రుల సమావేశానికి హాజరు కావలసినదిగా లాంఛనప్రాయంగా ఆహ్వానిస్తారని భావిస్తున్నారు.

చర్చనీయాంశాలు

కామన్వెల్తు ప్రధానుల సమావేశం ఈక్రింది అంశాలను చర్చిస్తుందని సమావేశవర్గంవారు చెప్పారు.

1. ప్రపంచ పరిస్థితి సమీక్ష. విరాయుధీకరణ సమస్యతో సహా ప్రాక్-చర్చిను దేశాల సంబంధ బాంధవ్యాలు.

2 ఇండోనైజీయా, మలేషియా, అగ్నేయాసియా, సైప్రస్, మధ్యప్రాచ్యం మున్నగు కీలక ప్రాంతాలు. యూరపదేశాల పరిస్థితుల పరిశీలన

3. బ్రిటిష్ తలపు ప్రాంతాల్లో స్వపరిపాలన వైపు సాగుతున్న అభివృద్ధిని గూర్చి బ్రిటిష్ ప్రతినిధివర్గం ప్రవేశపెట్టే నివేదికను ఈ సమావేశం పరిశీలిస్తుంది. దక్షిణ రొడీషియా బ్రిటిష్ గయానా సమస్యలు కూడా చర్చకు రావచ్చునని భావిస్తున్నారు.

4 వాణిజ్యమూ, పెట్టుబడుల అభివృద్ధి సాంకేతిక సహాయమూ మున్నగు అంశాలతో సహా కామన్వెల్తు వ్యవహారాలపై చర్చ.

5. ప్రపంచ వాణిజ్యమూ, యూరప్ వాణిజ్యంపై చర్చలు.

ఈమధ్య జెనీవాలోజరిగిన అరాస వాణిజ్య మహాసభ, యూరోపియన్ కామన్ మార్కెట్టుతో సంబంధాలు మున్నగు అంశాలు ఈ సందర్భంలో చర్చించబడతాయని తెలుస్తూవుంది.

భారత ప్రధానమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి సైప్రస్ అధ్యక్షుడు మకారియోస్ ఇజైకా ప్రధానమంత్రి అలెగ్జాండర్ బ్టహాం టీలు ఈ సమావేశానికి హాజరు కావడం లేదు.

వీరి తరపున ఆయా దేశాల మంత్రులు పాల్గొంటున్నారు.

బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, భారతదేశం, పాకిస్తాన్, సింహళం, మలావి, మలేషియా, నైగీరియా, సిర్రాలియోన్, కీన్యా, ఉగాండా టాంగనీకా, జాంజిబార్, సైప్రస్, జమైకా, ట్రినిడాడ్, బొటాస్వానా దేశాల ప్రతినిధులు ఈ చర్చలలో పాల్గొంటున్నారు. టాంగనీకా అధ్యక్షులు సైరేకి ఈసమావేశంలో పాల్గొనే నిమిత్తం నేడుదయం లండన్‌చేరారు.

కామన్వెల్తు దేశాల ప్రతినిధులు నేటి ఉదయం బ్రిటిష్ ప్రధాని హోం ప్యాలస్‌వ్యాసానికి హాజరైనారు.

పోటీకమ్యూనిస్టు పార్టీ సదస్సు

తెనాలి, జూలై 8

పోటీ కమ్యూనిస్టు పార్టీ సదస్సులో నేడు శ్రీ ఇ ఎమ్. యస్. నంబూద్రిపాద్ పార్టీ కార్యదర్శి వర్గంలో ఢిల్లీలో జరిపిన సంభాషణ గురించి తెలియ జేశారు. సమావేశానంతరం ఒక ప్రతినిధి పత్రికలవారితో మాట్లాడుతూ మగ్గురు పోటీపార్టీ నాయకులు చెప్పిన విషయాలనే శ్రీ నంబూద్రిపాద్ కూడా తమ సంభాషణలలో చెప్పారని. 1962 నాటి పార్టీ కార్యదర్శి వర్గాన్నే పునరుద్ధరించాలన్న షరతుమాత్రం శ్రీ నంబూద్రిపాద్ పెట్టలేదని నంబూద్రిపాద్ అన్నారు. ఇందుకు ప్రత్యామ్నాయంగా కార్యదర్శివర్గాన్ని పూర్తిగా పునర్నిర్మించాలని అన్నారు. తాను సంభాషణలు జరిపిన తరువాత తమ తరపు ప్రతినిధులు పార్టీ కార్యదర్శివర్గాన్ని కలుసుకున్నారనీ, వారు తమ ప్రతిపాదన నంగీకరించారనీ అన్నారు. అందుచేత సదస్సుకు తాను వివేదించవలసింది ఏమీ లేదని శ్రీ నంబూద్రిపాద్ అన్నారు.

శ్రీ సి. రామమూర్తి మాట్లాడుతూ మెజారిటీ నిర్ణయం ప్రకారం పార్టీ విచారాలన్నింటిని పార్టీ మహాసభ పరిష్కరిస్తుందనీ, అయితే అటువంటి పార్టీ మహాసభకు ప్రతినిధులను ఎన్నుకోడంలో ప్రజాస్వామిక పద్ధతిని అవలంబించడానికి శ్రీ డాంగే నిజంగా ఆమోదించడంలేదని అన్నారు.

1961 సభ్యత్వాన్ని పునరుద్ధరించే విషయమై మాట్లాడుతూ అంతవరకు సభ్యుడుగా ఉన్న వారిని కూడా పార్టీలోకి రానివ్వలేదంటూ ఆరోపించారు.

"డాంగే లేఖలను" తనిఖీ చేయడానికి నియమించిన కమిటీలో అందరూ చైర్మన్ అనుయాయులే ఉన్నారనీ తమకు స్థానం లేకుండా చేశారనీ అన్నారు.

ఆర్. టి. సి. ఉద్యోగుల

కరువుభత్యం సమస్య నివేదిక ప్రభుత్వంపరిశీలనలో ఉందని వెల్లడి

హైదరాబాద్, జూలై 7

తమ ఉద్యోగులకు కరువుభత్యం పునర్నిర్ణయించే విషయం పరిశీలించేందుకు రోడ్డు రవాణా సంస్థ నియమించిన కమిటీ చేసిన సూచనలను ప్రభుత్వం పరిశీలిస్తోందని రవాణా శాఖామంత్రి శ్రీ వి. వి. గురుమూర్తి నేడు శాసనసభలో ప్రభుత్వ దృష్టికితెచ్చే తీర్మానానికి సమాధానం చెబుతూ తెలియజేశారు.

దేశవిభజన ప్రచారాన్ని నిషేధించాలి

కృష్ణమీనన్ ప్రసంగం

న్యూఢిల్లీ, జూలై 7

భారతదేశాన్ని ముక్కముక్కలుగా చేసే ఉద్దేశ్యంతో జరుగుచున్న ప్రచారాన్ని నిషేధించాలని మాజీరక్షణ శాఖామాత్యులు శ్రీ కృష్ణ మీనన్ కాశ్మీర్‌లోకి వ్యవహారాలపై జరుగుతున్న జాతీయ సదస్సు ఆధ్వర్యంలో జరిగిన ఎభలో ప్రసంగిస్తూ అన్నారు. కాశ్మీర్‌ను భారతదేశాన్నుండి విడగొట్టి భారతదేశాన్ని ముక్కముక్కలు చెయాలనే ఉద్యమమొకటి దేశంలో బయలుదేరిందన్నారు.

ఈ ఉద్యమం సహించరానిది. ఇలాంటి ప్రచారాన్ని నిషేధించేందుకు న్యాయమార్గాలను పరిశీలించవలసినదిగా ప్రజాపక్షం డిమాండ్ చేయవలసిన సమయం ఆసన్నమైందని' అన్నారు.

కాశ్మీర్ విభజన ప్రచారాన్ని గురించి మాట్లాడుతూ, భారత దేశంలో వికేంద్రీకరిస్తున్నారనీ ఔద్యోగ్యాన్ని మరిన అయోగ్యమైన వారివద్ద తున్నారనీ పాకిస్తాన్ అనిందటానికి మాత్రమే సహాయపడుతుందన్నారు.

కాశ్మీర్‌ను ఇండో - పాక్ సంయుక్త పరిపాలన క్రిందకాని, ఐక్యరాజ్యసమితి ధర్మకర్తృత్వంలోగాని వుంచాలనటం, కాశ్మీర్‌ను పాకిస్తాన్‌కు ధారాదత్తం చేయటంగాని, కాశ్మీర్‌ను స్వతంత్రదేశంగా పరిగణించటం మాత్రమే కాగలదన్నారు. భారత దేశంలో రాజకీయ సంక్షోభం అనియా రాజకీయాల్లో అస్థిరత్వాన్ని కల్గిస్తుం దన్నారు.

బలప్రయోగం ద్వారా ఏ దేశమైనా ఐక్యతను సాధించే హక్కుగలదన్నారు.

మతపార్టీలను నిషేధించాలనే ప్రతిపాదనపై మాట్లాడుతూ, మతపార్టీల నిషేధానికి ముందు భారత దేశంలో కేంద్రంనుండి కొన్ని ప్రాంతాలను విడదీయాలని ప్రచారంచేసే పార్టీలను నిషేధిం దన్నారు.

ఒకవైపు భారతదేశం సమైక్యతావంతో సమస్యలను పరిష్కరించేందుకు రాయబారాలు సాగిస్తుంటే, వేరొకవైపు పాకిస్తాన్ సరిహద్దుల్లో, కాశ్మీర్‌లో శాంతిభద్రతలను భగ్నం చేస్తోందని కృష్ణమీనన్ అన్నారు.

సభకు కేంద్ర సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీ డి మాలవియా అధ్యక్షత వహించారు.

చైనా భూభాగంపై యు-2 గూఢచారి విమానం కూల్చివేత

తైపే, జూలై 8

చైనా భూభాగంపై గూఢచారి చర్యలు సాగిస్తున్న కొమింటాంగ్ ముఠాకుచెందిన అమెరికా యు - 2 విమానం చైనా వైమానికదళం చేతిలో ధ్వంసం అయింది.

దాని ఫలితంగా కొమింటాంగు ముఠా వైమానిక దళం చైనా భూభాగంపై గూఢచారి యానాలను అత్యాధికంగా విరమించుకున్నదని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తూవుంది.

కొమింటాంగు ముఠాకు చెందిన అమెరికన్ యు 2. గూఢచారి విమానాన్ని కూల్చివేశామని నవచైనా రేడియో నిన్న ప్రకటించింది.

చైనా భూభాగంపై 'పర్యవేక్షణ' జరిపి, తిరిగి వచ్చినందుర్గాగా అమెరికా నిర్మించిన ఒక విమానం ప్రమాదానికి తొలైందని కొమింటాంగ్ వైమానికదళం చెప్పింది.

గత సెప్టెంబరునుండి చైనాభూభాగంపై గూఢచారిదర్యాలు సాగిస్తున్నందుకు చైనా వైమానికులు కూల్చివేసిన గూఢచారి యు-2 విమానాల్లో ఇది మూడవది.

దేశంలోని రెండులక్షల ఎనభైవేలమంది స్వస్థకాదులలోనూ సమారు రెండులక్షలమంది స్వతంగా పనిచేసుకోవటానికి సర్దివేళ్లు తీసుకోవటమో, దరఖాస్తులు పెట్టటమో జరిగిందని బంగారు కంట్రోలు అధికారి తిరువనంతపురంలో తెలియజేశారు.

మున్సిపాలిటీ బిల్లుపై శాసనసభ చర్చ

హైదరాబాదు జూలై 7

మున్సిపాలిటీ బిల్లుపై నేడు శాసనసభలో జరిగిన చర్చ సందర్భంలో కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎ. సత్యనారాయణ మాట్లాడుతూ పెట్టుబడి విలువ ప్రాతిపదికగా ఆస్తిపన్ను విధించడం సక్రమంగా లేదన్నారు. కౌన్సిల్‌లో అల్పసంఖ్యాకుల రక్షణ నిమిత్తం చర్చలపై వ్యాఖ్యానించే అధికారం కార్యదర్శి కివ్వాలని సూచించారు.

అక్బర్అలీ పన్ను రద్దుకు స్వతంత్రసభ్యుడు శ్రీ సి.డి. నాయుడు తన హర్షాన్ని వ్యక్తం చేశారు. అధికారాలను అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యవర్గ కమిటీలకు పంచాలన్నారు విరోదపు పన్నులో కొంతభాగం, అమ్మకం పన్నులో 25 శాతం పురపాలక సంఘాలకు రావాలన్నారు

శ్రీ వీరభద్రరావుగారు(కాం) మాట్లాడుతూ, ప్రభుత్వాధినేతన్ని, సమర్థిస్తూ అధికారాన్ని ఎవరికి ఇచ్చినప్పటికి ప్రభుత్వ అజమాయిషీ ఉండాలన్నారు. రాష్ట్రంలోని అన్ని ఎట్టణాలలో భూగర్భ మురికి కాల్వల పథకాన్ని అమలు పరచాలన్నారు.

మునిసిపాలిటీ గ్రేడ్‌లతో సంబంధం లేకుండా ప్రతి మున్సిపాలిటికి ఒక 'అర్బన్' ఉండాలన్నారు.

శ్రీ వి. హెచ్ నాగ భూషణం (యు.డి.యస్.) సాయంత్రం చర్చను కొనసాగిస్తూ అక్బర్అలీ పన్నును రద్దు చేసినప్పటికి మున్సిపాలిటికి వేరే ఆర్థిక వనరులను ప్రభుత్వం సూచించలేకపోయిందన్నారు.

ఈ బిల్లుమాత్రమే పౌరసమన్వల సమ్మతిని పరిష్కరించజాలదనీ, వందాయతీ రాజ్‌ను అందరూ వ్యతిరేకిస్తూ మాట్లాడుతున్నప్పటికి ప్రజలకు ఎక్కువ హక్కులు సంక్రమించడంగాన దాయతీల ఆదాయంగాని పెరగబలకాదని జనగలేదనీ ఈవాస్తవాలను మున్సిపాలిటీ బిల్లు గమనంలోనికి తీసికొనాలని కాంగ్రెస్‌సభ్యుడు యస్. వెంకట్రావు అన్నారు. ఈ బిల్లువల్ల కౌన్సిల్‌కు ఎట్టి అధికారాలు సంక్రమించవనీ, ఈ బిల్లు ప్రజలకు ఇష్టంలేని అధ్యక్షుని తొంగించే అవకాశాన్ని లేకుండా చేసిందని విమర్శించారు.

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి (సి. డి. యల్. యస్) మాట్లాడుతూ, ఈ బిల్లువల్ల ప్రభుత్వానికి ఎక్కువ అధికారాలు సంక్రమించా యన్నారు.

సి. హెచ్ హనుమయ్య (కాం) ప్రభుత్వం బడ్జెట్టులో కోట్లకొంది రూపాయలను మున్సిపాలిటీలకు కేటాయించా లన్నారు.

డి వీ రామయ్య 'ఎ' గ్రేడ్ మున్సిపాల్టీలలోవలె రెండవ, మూడవ గ్రేడ్ మున్సిపాల్టీలలో అస్తి పన్ను విధించటం సమంజసం కాదన్నారు.

అనుమానంపై ఒక విదేశీయుని అరెస్టు

కలకత్తా జూలై 7

కరాచీ వెళ్ళవలసిన ఒక విదేశస్థుడు దుబాయి విమానాశ్రయంలో, ఎయిర్ హోస్టెస్‌తో చెప్పకుండా వెళ్ళిన కారణంగా అనుమానంపై, అతనిని పోలీసులు అరెస్టు చేశారు.

66 సంవత్సరాలు వయస్సున్న ఆ విదేశి యుని పేరు మహ్మద్‌బాగ్ అని తెలుస్తున్నది.

ఈయన జపాన్ నుండి వస్తున్న విమానంలో నేరుదయం దమ్మమ్ వచ్చాడు. తన స్నేహితుని ఒకరిని కలుసుకోవాలని, అయన విమానం నుండి దిగడానికి ఎయిర్‌హోస్టెస్ అనుమతి కోరగా ఆలా వీలుకాదని హోస్టెస్ తెలియజేశారు.

కాని తీరా విమానం బయలుదేరేముందు చూస్తే మహ్మద్ బేగ్ లేడు. ఆయనకోసం విమానాశ్రయంలో గాలించినా ఫలితం లేక పోయింది.

ఈ విషయం తెలిసిన కలకత్తా పోలీసులు తీవ్రంగా గాలించిన ఫలితంగా బెహ్లావద్ద బేగ్ దొరికాడు.

ఔరంగాబాద్‌లో 2వ రోజు ప్రేలుడు ప్రమాదం:

ఇద్దరి మరణం 15 భవనాలుధ్వంసం

ఔరంగాబాద్, జూలై 9

స్థానిక ప్రభుత్వ ఆయుధాగారానికి 100 గజాల దూరంలో వున్న బైదాన్‌పూర్ వీధిలో ఈరోజు తెల్లవారుజామున 4.35ప్రాంతంలో మరో పెద్ద ప్రేలుడు ప్రమాదం జరిగింది ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మరిపోయారు. మరో ఆరుగురికి గాయాలు తగిలాయి. వారిలో ఒకరు మరి ఎరిస్థితి బాలా ప్రమాదంగా వుంది.

గాయపడినవారిలో ఒక వృద్ధురాలు. యిద్దరు పసిబిడ్డలు కూడా వున్నారు.

ఈ రెండవ ప్రేలుడు ఫలితంగా 15 భవనాలు కూలిపోయాయి. మరో యాభై యిండ్లకు కొద్దిపాటి నష్టం జరిగింది.

ఈ వీధిలో జాడతెలియని వ్యక్తులెవరో రహస్యంగా నిల్వచేసిన తుపాకి మందు ప్రేలిన ఫలితంగానే యీ ప్రమాదం సంభవించిందని పోలీసు అధికారులు చెబుతున్నారు.

నిన్న ఉదయంకూడా యీ నగరంలోనే మరో పెద్ద ప్రేలుడు ప్రమాదం జరిగింది దొంగదొబుగా టపాకాయలు తయారుచేస్తున్న సందర్భంలో అది జరిగింది. 8 మంది మరణించారు. మరో యిద్దరికి ప్రమాదకరమైన దెబ్బలు తగిలాయి.

మొదటి ప్రమాదం సందర్భంలో స్థానిక పోలీసులు 8 మంది వ్యక్తులను అరెస్టుచేసి ప్రేలుడు పదార్థాల చట్టం క్రింద కేసు పెట్టారు.

మొదటిరోజు ప్రేలుడు

8 మంది మరణం

బొంబాయి జూలై 8

ఔరంగాబాద్‌లోని ఒక యింటిలో నేటి ఉదయం ప్రేలుడు సంభవించిన ఫలితంగా ఐదుగురు బాలురతో సహా ఎనిమిదిమంది మరణించారు మరో యిద్దరు తీవ్రంగా గాయపడ్డారు.

ప్రేలుడు సంభవించిన యింటిలో దొంగతనంగా ప్రేలుడు ఎదార్థాలను తయారు చేస్తున్నారని జిల్లా పోలీసు సూపర్నెంటు నేటిరాత్రి పి. టి. ఐ. విలేకరికి ఫోన్‌లో తెలియజేశారు.

ఈ యింటిలో పెద్దవత్తున విల్వంచిన తుపాకి మందు పేలినట్లు తెలుస్తూ వుంది. ఈ ప్రేలుడు ఫలితంగా పక్కనే వున్న మరో 12 గుడిసెలు నష్టమయ్యాయి. సమీపంలో వున్న మరొకభవనం పైకప్పు ఎగిరిపోయింది.

ఈ ప్రమాదంలో మరణించిన వారి శరీరాలు ముక్కలు ముక్కలవడం చూస్తే వీరు ప్రేలుడు సంభవించిన సమయంలో అయిందిలోనే వున్నారని మా వద్ద వైద్యులు చెప్పారు. కొన్ని శవాలు గుర్తుపట్టడానికి వీలులేని విధంగా ముక్కలు ముక్కలు అయ్యాయిని కూడా ఆయన తెలియ జేశారు.

తీవ్రంగా గాయపడిన ఇద్దరినీ ఆస్పత్రిలో చేర్చారు. వారి పరిస్థితి ప్రమాదకరంగా వుంది.

ప్రమాదం సంభవించిన ప్రాంతానికి పోలీసులు బచ్చి చూసేసరికి, టపాకాయలను చుట్టడానికి ఉపయోగించే కాగితాలాంటివి గుట్టలు గుట్టలుగా ఆ ప్రాంతమంతా విరజిమ్మబడి వున్నాయి.

ఈ విషయమై తర్యాత్తి కొనసాగిందానికి భారత ప్రభుత్వ ప్రేలుడు పదార్థాల ఇన్‌స్పెక్టర్ శ్రీ ఉదయం ఔరంగాబాద్ వస్తారని బొంబాయిలోని అధికార వర్గాలవారు చెప్పారు.

ఈ ప్రేలుళ్లలో మరో 45 మంది కూడా గాయపడ్డారు. వీరిలో 16 మందిని ఆస్పత్రికి చేర్చారు ఆస్పత్రికి చేర్చినవారిలో ఆరుగురు స్త్రీలు, 5 గురు బాలురూ ఉన్నారు. ప్రేలుళ్లు మీ లంగా 35 గుడిసెలు నేల మట్టమయ్యాయి. నూరు మందికి పైగా ప్రజలు నిర్వాసితులయ్యారు. వీరికి స్థానిక ధర్మశాలల్లో తాత్కాలిక వసతి కల్పించారు.

సమితి ఎన్నికలపై హైకోర్టు తీర్పు

శాసనసభలో ముఖ్యమంత్రి సమాధానం

హైదరాబాద్, జూలై 8

హైకోర్టుతీర్పు దృష్ట్యా పంచాయతీ సమితులకు తిరిగి ఎన్నికలు జరుగుతాయా? అని స్వతంత్ర సభ్యుడు శ్రీ బాలాల గోపాలకృష్ణయ్య అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు శాసనసభలో సమాధానం యిస్తూ హైకోర్టు తీర్పు ను ప్రభుత్వ న్యాయశాఖ పరిశీలించ తూందనీ, అది సూచించిన కార్యవిధానాన్ని ప్రభుత్వం అవలంబించగలదనీ అన్నారు. హైకోర్టు తీర్పుదృష్ట్యా ప్రభుత్వం రాజీనామాయిస్తుందా? అన్న ప్రశ్నకు ఆయన ఎట్టి సమాధానం యివ్వలేదు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం పరీక్షా ఫలితాలు

వాల్తేరు, జూలై 4

టూరల్ డెవలప్‌మెంటు పంచాయతీ యం. ఏ.

మొదటి శ్రేణి : 750

రెండో శ్రేణి 732 733 735 736 737 738 739 740 744 745 746 747 748 749 751 752

741 నంబరు ఫలితం తర్వాత ప్రకటింపబడుతుంది.

బి. యస్‌సి. (ఆనర్సు) పార్ట్ (2) బ్రాంచి (5) జియాలజీ మెయిన్

మొదటి శ్రేణి : 949 952 956 957 963

రెండవ శ్రేణి : 950 954 958 959 961 962 964

బి యస్‌సి. డిగ్రీ కోర్సులు. 955 తుదిపరీక్షలన్నింటి ఫలితాలు తర్వాత ప్రకటింపబడతాయి

948 948-ఎ 951 953 954-ఎ 960

యం. యస్‌సి. (ప్రిలియస్) బ్రాంచి V జియాలజీ (మెయిన్)

1026 27 32 34 36.

1024 28 29 35 నంబర్ల పరీక్షాలు తర్వాత ప్రకటింపబడతాయి.

యం. యస్‌సి (ఫైనల్) బ్రాంచి II కెమిస్ట్రీ (మెయిన్) (న్యూక్లియర్ కెమిస్ట్రీ)

మొదటి శ్రేణి : 1129 1130 1131 1132

రెండో శ్రేణి : లేదు.

బ్రాంచి (5) జియాలజీ (మెయిన్)

మొదటి శ్రేణి : 1192 1193 1195 1198 1204.

రెండో శ్రేణి : 1194 1196 1197 1200 1202

1203 నంబరు జర్మనీభాషలో తప్పిపోయింది.

1199 1201 నంబర్ల పరీక్షాలు తర్వాత ప్రకటింపబడతాయి

స్రీ యం. యస్‌సి. స్టాటిస్టిక్స్ : 1061 62 63 64 65 66 67 68.

యం. యస్‌సి. డిగ్రీ స్టాటిస్టిక్స్ ప్రిలియస్ 1069 70 71.

యం. యస్. సి ఫైనల్

మొదటిశ్రేణి : 1237 41 42 43 47 48 49.

రెండవశ్రేణి : 1238 39 40 44 45 46.

యం యస్ సి. అప్లయిడ్ జియాలజీ

1461 1462 1465 1467 1469 1471 1472 1473 1474 1475

జర్మనీలోమాత్రం. 1476 1476 ఎ 1476బి 1472 నెంబరు జర్మన్ భాషలో తప్పి పోయారు.

1464 1466 ఫలితాలు తర్వాత ప్రకటింపబడతాయి.

పార్ట్-I రెండో సంవత్సరం అఖరు

1477 1478 1480 1481 1482 1483 1484.

1479 1485 ఫలితాలు తర్వాత ప్రకటింపబడతాయి.

పార్ట్ - II

మూడోసంవత్సరం అఖరు మొదటిశ్రేణి : 1486 1487 1488 1489 1490 1491 1492 1493 1494 1495.

1496 ఫలితం తర్వాత ప్రకటింపబడును

లైబ్రరీపరీక్షలో డిప్లొమా మొత్తం పరీక్ష 1 2 5 7 8 10 13 14 20 22.

గ్రూపు ఎ: 9.

గ్రూపు బి: 3 9 21 26 27.

గ్రూపు సి: 8 9 21.

గ్రూపు డి: 3 9 11 17 18 21.

15.24 ఫలితాలుతర్వాత ప్రకటింపబడును.

1230 ఫలితం అపజేయబడింది.

జనరల్ నర్సరీలో డిప్లొమా. 239 272 274 275.

యం. టెక్ (కెమికల్ ఇంజనీరింగ్)

1503 1504 1505 1506 1507.

(యం. యస్)

జనరల్ నర్సరీ

121 128 131 138 142 143 151 153 154 156 167 170 171 172 178 181 206 208.

ఆస్ట్రాలమాల్ జీ

మొదటి రెండుభాగాలు 214 218.

మొదటిభాగం : 213 215 217.

రెండోభాగం : 144 209 210.

ఆల్టో రినో బాలెంగాలజీ

ఒకటి రెండు భాగాలు : 220 223.

మొదటి భాగం : 146 219 226.

రెండో భాగం : 221 222 224.

అర్బో ఫిడిక్స్

పార్టు 1, 2 : 230

పార్టు 1 : 148 ఏ 229 232.

పార్టు 2 : 145 234.

మొక్కజొన్న, మాకుల తొలి పక్షమలో గంజికి బారకుండా నిషేధిస్తే ఆహారధాన్యాల కొరత కొంత తగ్గుతుందని నాగపూరు ఆహారధాన్యాల వ్యాపారస్తుల సంఘం మాచించింది.

రష్యా శాంతి పథకం

ఐరాసకు సమర్పణ

ఐక్యరాజ్యసమితి, జూలై 9

అంతర్జాతీయ శాంతి భద్రతలను కాపాడడానికి ఐక్యరాజ్యసమితి తరపున శాశ్వతమైన అంతర్జాతీయ దళాన్ని సైన్యాన్ని ఏర్పాటు చేసే విషయమై సోవియట్ యూనియన్ కొన్ని ప్రతిపాదనలను ఐక్యరాజ్యసమితి ముందుంచింది.

సమితిలోని సోవియట్ ప్రతినిధినికొత్త పెడరెంకో మొన్న ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి యూథాంట్‌పు కలుసుకొని, సోవియట్ ప్రతిపాదనలను ఆయనకు అందజేశారు.

అంతకుముందు పెడరెంకో సమితిలోని అమెరికా ప్రతినిధి అర్థాస్టీవెన్‌సన్‌కు సోవియట్ ప్రతిపాదనల ప్రతిని అందజేశారు. సోవియట్ ప్రతిపాదనల ప్రతులను ఢిల్లీలో ఫారత ప్రభుత్వానికిఇతర ప్రభుత్వాలకుకూడా అందజేసినట్లుతెలుస్తున్నది

సోవియట్ ప్రతిపాదనలను త్వరలోనే అధికార రీత్యా ప్రకటిస్తారని కూడా తెలుస్తున్నది.

సోవియట్ యూనియన్ మాచిస్తున్న ఈ ప్రతిపాదనల విషయంలో సమితిలోని అనేక వర్గాలు హర్షం ప్రకటిస్తుండగా, పశ్చిమ దేశాలవారు మాత్రం మౌనాన్ని వహించారు. తమ అయిష్టతను వ్యక్తం చేస్తున్నారు. శాంతి రక్షణలో భద్రతా సమితి పాత్రను సోవియట్ ప్రభుత్వంతప్పకుండాతీస్తుంటడం పశ్చిమ రాజ్యాలకు రుచించడంలేదట.

సోవియట్ ప్రతిపాదనలో కొన్నిఅంశాలు తమకు ఆమోదకరం కావనీ అంతేనన్నట్టికి వాటిపై చర్చలు జరపడానికి తాము సిద్ధమేనని అమెరికా ప్రకటించింది.

బర్మా కాందిశీకులకు ప్రయాణ సౌకర్యాలు

మద్రాసు, విశాఖపట్నం రేవులలో దిగటానికి ఏర్పాట్లు

మద్రాసు, జూలై 8

బర్మానుంచి వచ్చే కాందిశీకులు భారతదేశం వస్తున్నారు. ఈ ఓడలలో పది మద్రాసు రేవుకు, పది విశాఖపట్నం రేవుకు చేరుకునేటట్లు కేంద్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. ఈ ఓడలు మొత్తం నాలుగు మహాసాగరాలలో భారతదేశం చేరుకుంటాయి. మొదటి ఓడ మద్రాసు రేవుకు జూలై 23 వ తేదీన చేరుతుందనీ తెలుస్తున్నది

బర్మానుంచి వచ్చే కాందిశీకులకు రవాణా ఏర్పాట్ల విషయం కేంద్రపునరావాసమహారాణాల డిప్యూటీ కార్యదర్శి శ్రీ ఎస్. పి. అల్టెంబాడర్ నేడు రాష్ట్రపునర్నిర్మాణాల మహా యమంత్రి శ్రీ వి. రామయ్యతోనూ, రాష్ట్రప్రభుత్వాధికారులతోనూ చర్చించారు.

అరువేలమందితో ఓడలు నాలుగు ఆగస్టు మొదటివారంలో మద్రాసు రేవుకు రావచ్చునని శ్రీ రామయ్య పత్రికావిలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

ఏమీ ఆధారం లేనివారికి ఉచిత ప్రయాణ సౌకర్యం కలగజేస్తామన్నారు. మద్రాసులాన్డ్రానికి వచ్చే కాందిశీకులలో ఎక్కువమందికి ఆ రాష్ట్రంలో ఆధారాలు ఉన్నవారేననీ, వారిని వారి వారి గ్రామాలకో, పట్టాలకో పంపిస్తామన్నారు. అవసరమైతే వారికోసరం ప్రత్యేక రైళ్ళకూడా నడుపుతామన్నారు.

కాందిశీకులకు వసతివాస సౌకర్యం కొరకు తీసుకోవాల్సిన చర్యలను గురించి కేంద్ర ఆర్థికశాఖాధికారి, రాష్ట్ర ఆర్థిక శాఖాధికారితో చర్చలు జరుపుతారనికూడా శ్రీ రామయ్య తెలియజేశారు. బర్మాలోని పరిస్థితి గురించి ఎంత మంది వచ్చేది యిప్పుడు చెప్పలేమన్నారు.

బర్మామంది వచ్చే కాందిశీకులలో ఎక్కువ సంఖ్య అల్పులు. మద్రాసు రాష్ట్రాలకు సంబంధించిన భారతీయులు.

బర్మాలోని గ్రామీణ ప్రాంతాలలో కొద్ది లక్షల మంది భారతీయులు ఉన్నారనీ, వారు తిరిగి రాదలచుకో లేదనీ, అద్భుత స్థితిలో ఉన్నారనీ శ్రీ అల్టెన్బాడర్

ధరలపై అదుపు విధించటం ప్రణాళికల విజయానికి అవసరం

ప్రభుత్వం టోకు ధాన్యవ్యాపారాన్ని నిర్వహించటం అందుకు మార్గమని కేంద్ర ఆహార మంత్రికి కమ్యూనిస్టుపార్టీ నివేదిక

హైదరాబాద్, జూలై 6

కేంద్ర ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ఇటీవల హైదరాబాద్ వచ్చినప్పుడు ఆహార సమస్యపై కమ్యూనిస్టుపార్టీ ఒక నివేదిక ఇచ్చింది. ఆ నివేదిక పూర్తి పాఠంలో ఇలా ఉంది. (ఈవార్త క్లుప్తంగా ఇదివరకే ఇచ్చాము —సం.)

ఆహార సమస్య తీవ్రతరమౌతూంది. రోజు రోజుకూ ధరలు పెరిగిపోతున్నాయి. ధరలు పెరిగిపోవటంతో పేద, మధ్యతరగతి ప్రజల జీవనం కష్టతరమైంది. ఆంధ్రరాష్ట్రం మిగులు రాష్ట్రమైనప్పటికీ ముదిలియ్యంకిలో 80 పైసలు అమ్ముతున్నాయి. విజయవాడ, ఏలూరు, మచిలీపట్నం, తీపవరంవంటి ప్రాంతాలలో పేద ప్రజానీకమేగాక, మధ్యతరగతి ప్రజలు సైతం అత్యధిక సంఖ్యలో చౌకడిపోల యెదుట క్యూలలో నిలబడుతున్నారు. జంటనగరాలైన హైదరాబాద్ – సికింద్రాబాద్ నగరాలలో పరిస్థితి మరీ విషమించింది. ప్రభుత్వం నిర్ణయించిన ధరకు టోకు వ్యాపారస్తులు, చిల్లర వ్యాపారులకు బియ్యాన్ని సరఫరా చేయటానికి మిల్లర్లు విరాకరించిన కారణంగా మచిలీపట్నంలోని చౌకడిపోలు మూసివేయబడ్డాయి.

స్వాతంత్ర్యం పొంది 17 సంవత్సరాలైనప్పటికీ, 12 సంవత్సరాలు ప్రణాళికలు అమలుజరిపినప్పటికీ రాష్ట్రంలో ఇలాంటి విదారకరమైన పరిస్థితులు ఏర్పడటం, తక్షణ సమస్యలు పరిష్కరించ జడకపోవటం సమంజసం కాదు. ఇప్పటివరకు ప్రభుత్వం వంకుచిత తత్వంతో భూస్వాముల దొంగవ్యాపారులు కలుగుణమైన విధానాలను అనుసరించిందని మేము గట్టిగా అభిప్రాయ పడుతున్నాము. పెరుగుతున్న ధరలను అదుపులో పెట్టేందుకు హృదయపూర్వకంగా పర్యటు తీసుకోబడలేదు. ఆహారధాన్యాల స్వయంసమృద్ధి సాధించటం గగనకుసుమమైంది. దేశం ఆహార ధాన్యాన్ని ధారాళంగా దిగుమతి చేసుకోవలసి వచ్చింది. వ్యవసాయకూలీలు, పేదరైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని హృదయపూర్వకంగా భూసంస్కరణలను అమలుజరిపి, అన్నలను, ఎదువులను వ్యవసాయదారులకు సులభ పద్ధతులో అందించినట్లయితే గ్రామీణ ప్రాంతం నుండి ఆహార స్వయంసమృద్ధిని సాధించేందుకు పెద్దఎత్తున సహకారం లభించివుండేది. ధాన్యం ఉత్పత్తి మందవర్ష ప్రణాళికల అందాలను సైతం అధిగమించేది. దురదృష్టకరమయిన విషయ మేమిటంటే కాంగ్రెస్ మంత్రులు భూసంస్కరణలను తుస్సు మనిపించటంలో కృతకృత్యులయ్యారు.

ప్రభుత్వ వ్యాపారం

ప్రభుత్వం ఆహారధాన్య వ్యాపారాన్ని ప్రభుత్వస్థాయిలో నిర్వహించి ఉన్నట్లయితే నేటి క్లిష్టపరిస్థితి ఉండేదే కాదు. నేడు దళారీ వ్యాపారస్తుని చేతిలో ఉత్పత్తిదారులు, వినిమయదారులు దోపిడీ చేయబడుతున్నారు. పంటలకాలంలో బలవంతంగా ధరల తగ్గింపబడుతున్నాయని, నిల్వలు దళారీలు చేతుల్లోకి వచ్చిన పిదప ధరలు పెరిగిపోతున్నాయనేది సర్వ విదితమే. భూస్వాములు, అధికలాభార్జన పరులు నిల్వలను దాచి, తద్వారా కృత్రిమంగా ఆహార కొరతఏర్పరచి ధరలను పెంచుతున్నారు. ఈ అక్రమనిల్వదారులకు బ్యాంకులు అప్పులను మంజూరు చేస్తున్నాయి. ధరల పెరుగుదలలో బ్యాంకు అప్పులు, గుప్త ధనం గొప్ప పాత్రను నిర్వహిస్తున్నాయి.

ఆహార ధాన్యాలు, జీవితావసర వస్తువుల ధరలు అదుపులో పెట్టడంపైననే ప్రణాళికల విజయం, సాంఘిక సుస్థిరత్వం పెద్దయెత్తున ఆధారపడివున్నాయి. ఈ మధ్య జరిగిన ముఖ్యమంత్రుల సమావేశ ఈ సమస్యను పరిష్కరించడంలో విఫలత్వం చెందింది. ఆహారధాన్యాల వాణిజ్య కార్పొరేషన్ నిర్మాణంలాంటి సూచనలను సైతం కేంద్ర ప్రభుత్వం పాయదా వేసింది. వాణిజ్య కార్పొరేషన్ నిర్మాణం వాయిదాద్వారాగుర్తాదివరుడు, అక్రమనిల్వదారులు ప్రభుత్వంపై ఆధిపత్యాన్ని కలిగియున్నారనేది వెల్లడవుతుంది.

నేటి క్లిష్టపరిస్థితిని తొలగించి, ఆహార సమస్యను పరిష్కరించేందుకు మేము ఈ క్రింది సూచనల కావిస్తున్నాం.

1. రైతు ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని వాస్తవమైన భూసంస్కరణలను అమలు జరుపుట.

2. ప్రభుత్వాధీనంలో ఉన్న బంజరుభూములన్నింటినీ, భూములు లేని పాగుదార్లకు, నిరుపేదలకు వారిపై యాజమాన్యాన్ని వారికివ్వాలి.

3. ఆహార ధాన్యాల టోకు వ్యాపారాన్ని ప్రభుత్వం నిర్వహించాలి.

4 ప్రభుత్వం వెంటనే ధాన్యం వినిమయ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి. ఈ కార్పొరేషన్ వచ్చే పంటల కాలంలో కావలసిన ధాన్యపు నిల్వలను కొనాలి. రైతు ఉత్పత్తికి సక్రమమైన ధరను నిర్ణయించాలి. రైతుకు సక్రమమైన ధరలకు జీవితావసర వస్తువులను సరఫరా చేయాలి.

5. పట్టణాలలోని, గ్రామీణ ప్రాంతంలోని పేద, మధ్య తరగతి ప్రజానీకానికి చౌక ధరలకు ఆహార ధాన్యాలను అందించాలి.

6 అవసరమైన అన్ని ప్రాంతాలలో విరివిగా చౌక డిపోలను నెలకొల్పాలి. చౌక డిపోలలో ధాన్యం సరఫరా కుంటువడకుండా, భూస్వాములనుండి, దళారీ వ్యాపారస్తులనుండి అవసరమైన ధాన్యాన్ని సేకరించాలి.

7 నంబు విద్రోహులపై, అక్రమ నిల్వదారులపై కఠిన దర్యలను తీసికోవాలి.

8 బ్యాంకులను జాతీయంచేయాలి. గుప్త ధనాన్ని బయటకు తీయాలి

ఈ ప్రతిపాదనలను తీవ్రంగా ఆలోచించి అమలు జరపగలరని ఆశిస్తున్నాం.

బ్రిటిష్ గయానాలో తిరిగి జాతికలహాలు

జార్జిటౌన్, జూలై 8

బ్రిటిష్ గయానాలో తిరిగి జాతి కలహాలు ప్రారంభమయిన సందర్భంలో ఒక భారతీయ రైతును, అయనభార్యను నేడు కాల్చివేశారు. గయానా సముద్రతీరంలో అనేకచోట్ల పరిస్థితి ఉద్రిక్తంగా వున్నట్లు జార్జిటౌనుకు వార్త లందుతున్నాయి నిన్న ఒకగనిని పేల్చివేసిన కారణంగా 30 మంది చనిపోయారు. 100 మంది గాయపడ్డారు.

ధాన్యం రవాణాకు వ్యాగన్ల కొరత ఉండదనిపాటిల్ ప్రకటన

బొంబాయి, జూలై 8

ఆహారధాన్యాల రవాణాకు సరిపడా రైల్వే వాగన్లు లేవనే కారణంతో దేశలోని యే ప్రాంతంలోనూ ఆహార కొరతచే బాధపడటానికి అవకాశం ఇవ్వనని కేంద్ర రైల్వేశాఖ మంత్రి శ్రీ ఎస్. కె పాటిల్ నేడు హామీ యిచ్చారు.

భారత వాణిజ్య మండలి సభ్యులతో మాట్లాడుతూ, ఆహార ధాన్యాల రవాణాకు రైల్వేశాఖ అత్యధిక ప్రాధాన్యత యిస్తోందనీ, యీ విషయంలో ఆహారశాఖతో సాటికిసాటు పాటు సహకరిస్తోందని కూడా చెప్పారు.

ఎగుమతి చేయటానికి నిర్ణయించిన గడువుకు ముందే గమ్యస్థానానికి వ్యాగనులు కొన్ని సమయాలలో చేరుతున్నట్లు తాను కనుగొన్నానని కూడా చెప్పారు. ఇందువలన అర్థిక సమస్య ఎదురౌతున్నదనటంలో సందేహం లేదనీ, కానీ, తగినన్ని వ్యాగనులు సరఫరా కాక ప్రజలు యిబ్బందిపడేకంటే యీ సమస్యను యెదుర్కోటమే తాను కోరుకుంటానని చెప్పారు.

ఆహారధాన్యాల రవాణాను అరికడుతూ దేశాన్ని కొన్ని ఆహారమండలాలుగా విభజించటంవలన రైల్వేలకుకూడా కొన్ని యిబ్బందులు కలుగుతున్నాయన్నారు. అయితే యిది తాత్కాలికమేనని తాను అశిస్తున్నానన్నారు

రైళ్ళవేగాన్ని పెంచటానికి తానుకూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని హామీలు ఇచ్చారు. అయితే ఇది ఒక్కనాటితో అయ్యేది కాదనీ, కనుక క్రికొంచె పనిచేస్తామనికూడా చెప్పారు.

రైల్వేలలో అవినీతిని తగ్గించే విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు. మొత్తం జాతీయ నైతికస్థాయి పెరగవలసి, ఈ అవినీతిని పూర్తిగా తొలగించటం సాధ్యం కాదన్నారు.

సంతానం కమిటీ సూచనలను రైల్వే మంత్రిత్వశాఖ పూర్తిగా అంగీకరిస్తుందనీకూడ చెప్పారు.

ఆల్జీరియా విముక్తి ఉద్యమ నిధులు

జెనీవా కోర్టు ఉత్తర్వు

జెనీవా, జూలై 8

ఆల్జీరియా విప్లవప్రభుత్వ వ్యతిరేక మహ్మద్ బాదర్ పేర జెనీవా బ్యాంకుల్లోవున్న 600 లక్షల స్విస్ ఫ్రాంకులను ఆ బ్యాంకులు తిరిగి అతనికి ఇవ్వరాదని జెనీవా కోర్టు తాఖీదులు యిచ్చింది.

ఒకప్పుడు మహ్మద్ బాదర్ బెన్‌బెల్లాకు సన్నిహితుడుగా ఉండేవాడు. ఆల్జీరియా జాతీయ విముక్తి ఉద్యమం తాలూకా నిధులు ఈయనదగ్గరే వుండేవి. కాని ఆ తర్వాత ఈయన ఆల్జీరియా విప్లవప్రభుత్వ వ్యతిరేకిగా మారాడు.

విదేశాలలో తనపేర ఉన్న ఈ డబ్బును బెన్‌బెల్లా వ్యతిరేకులకు ఇస్తానని మొన్న సోమవారం ఆయన ప్రకటించాడు.

ఈ నిధులను బ్యాంకులనుండి బాదర్‌కు ఇవ్వకుండా రోగర్ డెస్పెల్స్ అనే న్యాయమూర్తి ఈ తాఖీదులు పంపారు

గతరాత్రి ఆల్జీరియా ప్రభుత్వ రాయబారి ఒకరు జెనీవా వచ్చారు ఈ నిధులు ఆల్జీరియా ప్రభుత్వానికే చెందాలని దుజువుపరచే పత్రాలు ఆయనదగ్గర వున్నట్లు తెలుస్తున్నది

వాణిజ్య ఏర్గాల ఆగ్రహం

ఆహారధాన్యాల వ్యాపార కార్పొరేషన్ ప్రతిపాదనపై

మదురై, జూలై 8

ఆహారధాన్యాల వ్యాపార కార్పొరేషన్‌ను నిర్మించాలన్న ప్రభుత్వ ప్రతిపాదనను నిరసిస్తూ ఈ ప్రతిపాదనకు వ్యతిరేకంగా మదురై – రామనాథ్ వాణిజ్యమండలి గత సోమవారం సమావేశంలో హెచ్చరించింది

ఆహారధాన్యాలలో వ్యాపారం ఎప్పుడూ జయప్రదం కాలేదని ఈ సమావేశం చెప్పింది. ప్రస్తుతం తిండిగింజల సరఫరా తక్కువగా వుందని ఈ రంగంలో ప్రభుత్వ వ్యాపారం ఆహారధాన్యం వ్యాపారాన్ని విచ్ఛిన్నం చేయడమేగాక, వినిమదారు స్థాయిలో ఆహారధాన్యాల ధరలు పెరగడానికి దోహదం చేస్తుందని కూడా ఈ సమావేశం హెచ్చరించింది.

ఆహారధాన్యాల కార్పొరేషన్ ఏర్పాటుకు ఎక్కువరాష్ట్రాలు ఇష్టపడలేదు గనుక దీని విషయంలో జాగ్రత్తతో ముందుకు వెళ్ళాలని. ఇలాంటి కార్పొరేషన్‌ను ఏర్పరచడానికి ఒకవేళ ఏదైనా అవసర మేర్పడితే దాని కార్యకలాపాలను విదేశాలనుండి దిగుమతి చేసుకొని ఆహార ధాన్యాలకు మాత్రమే పరిమితం చేయాలని ఈ సమావేశం తీర్మానించింది.

దేశంలో సహకార రంగంలో రెండు వేల నియ్యం మిల్లులను ఏర్పాటుచేయటం గురించి ప్రస్తావిస్తూ ప్రయివేటు రంగం ప్రస్తుతం తన కున్న మిల్లులను పనిచేయించుకొనడానికి గానీ లేదా కొత్త మిల్లులను స్థాపించుకొనడంలోగాని ప్రైవేటురంగంపట్ల వివక్షణ చూపరాదనికూడా వీరు కోరుతున్నారు. సహకార రంగం, ప్రయివేటు రంగంలో, నియ్యం మిల్లుల మధ్య ఆరోగ్యకరమైన పోటీ మాత్రమే ఈ ఉభయ రంగాలు జయప్రదం కావడానికి మార్గం సుగమం చేస్తుందని ఇది ప్రయోజనకరంగా వుంటుందని ఈ వర్గాలు చెబుతున్నారు.

ఆంధ్ర యూనివర్శిటీ

బి.ఫారం, యం. ఎస్‌సి. ఫలితాలు

వాల్తేరు జూలై 7

బి – ఫారమ్ డిగ్రీ

ఇంటిగ్రేటెడ్ మొదటిసంవత్సరం పార్టు I

పూర్తిగా ప్యాసయినవారు: 232 233 234 236 240 241 242 253

ఇంగ్లీషులో ప్యాసయినవారు: 235 239 243 244 245 247 248 249 250 251 254

ఫిజిక్సులో ప్యాసయినవారు 239 243 245 247 248 250 251 254,

కెమిస్ట్రీలో ప్యాసయినవారు 235 244

బోటనీలో ప్యాసయినవారు 235 239 243 244 245 247 248 250 251 254 255

జూలాజీలో ప్యాసయినవారు: 235 239 243 244 245 247 248 250 251 254

ఈ క్రింది నెంబర్లుగల విద్యార్థుల ఫలితాలు తర్వాత ప్రకటిస్తారు: 236 237 246.

ఎమ్ ఏ సోషల్ వర్కు.

మొదటిశ్రేణి: లేదు.

రెండవశ్రేణి: 698 700 01 02 05 నుండి 22.

గ్రూపు I లో ప్యాసయినవారు: 728 730

గ్రూపు II లో ప్యాసయినవారు. 729 మాత్రమే.

పెనల్ వర్కులో ప్యాసయినవారు: 728 729

ప్రాజెక్టు రిపోర్టు, మౌఖికపరీక్షలో ప్యాసయిన వారు: లేరు.

ఫీల్డు వర్కులో ప్యాసయినవారు లేరు.

ఈ క్రింది నంబర్లుగల విద్యార్థుల ఫలితాలు తర్వాత ప్రకటించబడును: 699 703 704 723 724 725

బి యస్ సి (ఆనర్సు)

పార్టు II – బ్రాంచి II – కెమిస్ట్రీ మెయిన్

ఫస్టు క్లాసు: 909 916 919.

సెకండు క్లాసు 906 907 908 910 911 920 921 922 923 924.

థర్డుక్లాసు 913 915.

ఈ నంబర్ల విద్యార్థులకు బి. యస్‌సి. డిగ్రీ ఇవ్వబడింది 912 914

ఈ క్రింది నంబర్లు గల విద్యార్థుల ఫలితాలు తర్వాత ప్రకటించబడును: 905 917 918

యం. యస్ సి.

బ్రాంచ్ II ఫైనల్ కెమిస్ట్రీ

ఎనలిటికల్ కెమిస్ట్రీ

ఫస్టుక్లాసు: 1115 1116 1117 1118 1120 1121 1122 1123 1124,

సెకండుక్లాసు: 1119

1114 నంబరు విద్యార్థి పరీక్షఫలితం తర్వాత ప్రకటిస్తారు.

ఆర్గానిక్ కెమిస్ట్రీ

ఫస్టుక్లాసు. 1133 1138 1139 1140

సెకండుక్లాసు: 1134 35 36 37 41 42

కామన్వెల్తు ప్రధానుల రెండవ సమావేశం

లండన్, జూలై 8

కామన్వెల్తు ప్రధానుల సమావేశం రెండవ దఫా నేటిరాత్రి 8 గంటలకు ప్రారంభమయి 10 30 గంటలకు ముగిసింది.

అంతర్జాతీయ సాధారణ పరిస్థితిని దర్శించిన ఈ సమావేశానికి బ్రిటిష్ ప్రధాని డగ్లస్ హోమ్‌తోపాటు విదేశాంగమంత్రి ఆర్. ఎ. బట్లర్‌కూడా హాజరయ్యారు.

నేడుదయం జరిగిన సమావేశానంతరం వెలువడిన ప్రకటనలో యిలా వుంది.

"కామన్‌వెల్తు ప్రధానుల సమావేశం నేడుదయం మాల్బరో భవనంలో ప్రారంభం అయింది.

బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, పాకిస్తాన్, సిలోన్, ఘనా, మలేషియా, నైగీరియా, సియెరాలియోన్, టాంగన్యికా–జాంజిబార్ రిపబ్లిక్, త్రినిడాడ్, ఉగాండా, కీన్యా ప్రభుత్వాధినేతలు ఆయా ప్రభుత్వాల తరపున హాజరయ్యారు

భారత, పైప్రస్, జమైకా, దేశాధినేతలకు ఆ దేశాల సీనియర్ మంత్రులు హాజరయ్యారు.

బ్రిటిష్ ప్రధాని తన సహచరులకు ఆహ్వానం చెప్పారు. గత కామన్‌వెల్తు సమావేశానంతరం స్వాతంత్ర్యం పొందిన ఉగాండా, కీన్యా ప్రధానులను అభినందించారు. అలాగే కెనడా సియెరాలియోన్ ప్రధానులను అభినందించారు.

నెహ్రూ సర్ మిర్జన్‌మార్గ్ మృతికి కామన్వెల్తు సానుభూతిని డగ్లస్ వ్యక్తం చేశారు.

కామన్వెల్తు అధినేతగా బ్రిటిషురాణికి సమావేశం ఒక సందేశాన్ని పంపింది. తర్వాత ఎజెండాను ఆమోదించింది. మలావి ప్రధానిని సమావేశానికి రమ్మని ఆహ్వానించింది.

యం. యస్‌సి. (కెమ్)

మొదటిసంవత్సరం అప్లయిడ్ ఫిజిక్సు ఎకనమిక్సు, బిజినెస్ మేనేజిమెంటు:

1250 51 53 54 59 60 61 62 63 66 67 69 70 71 72 73 77 78 79 81 82 83 84 90 91 93 94 96 97 98 99 1300 01 నుండి 09

అప్లయిడ్ ఫిజిక్సు, జియోఫిజిక్సు మెటీరియాలజీ ఓషనోగ్రఫీ జర్నల్:

1250 51 53 54 55 59 60 62 63 66 67 68 1312 13 14 15 17 18 20 21 22 23 24 25 26 28 29 30 31 32 82 84 85 87 88 90 91 93.

యం యస్‌సి. (కెమ్)

మెషేటియాలజి, ఓషనోగ్రఫీ, మాస్

1392 84 85 86 87 88 90 91 93 94 95 97 98 99 1400 01 02 03.

ఈ క్రింది నంబర్లుగల విద్యార్థుల పరీక్ష ఫలితాలు తర్వాత ప్రకటిస్తారు.

1252 1256 1257 1258 1264 1265 1280 1292 1295 1383 1392

దేశంలో సంక్షేమ కార్యక్రమాలను అభివృద్ధి చేసేందుకుగాను, కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థ త్వరలో 5 ప్రాంతీయ పరిశీలన కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నది.

అతిత్వరలో విడుదల!

అతిసహజ అతిసాహస భయంకర పోరాటాలతో మైమరపించే మధురసరళ సంగీతంతో .. అడుగడుగున భ్రాంతి భ్రమను కలిగించు ఒక భయంకర డిటెక్టివ్ చిత్రం

విశ్వశాంతి వారి సమర్పణ

హంతకు డెవరు?

దర్శకత్వం MA తిరుముగం

నిర్మాత చెరుకూరి శేషగిరిరావు

GRP

అంధ్ర. ప్రిమియర్, నేడే జయలక్ష్మి నైజాం: వాణి

కోరింత దగ్గు అనే కక్కాయ దగ్గుకు

స్టీకు రి కొంగ మాయ్యు మందు ప్రాణదానమిచ్చును. పిల్లలకు సంతోషించు కోరింత దగ్గుకు నిరపాయకరమైన మందు. 3 అమావాస్యలు పోవలయునని యేహూరవద్దు. 3 రోజులలో తప్పక గుణమిచ్చును ఆంధ్రలో అన్ని మందుల షాపులలో దొరకును.

జి. ఎస్. స్టియర్స్ & కో., మద్రాసు-1.

ఆంధ్రప్రదేశ్ సోల్‌డిస్ట్రిబ్యూటర్లు

ఏటీ ఫార్మా డిస్ట్రిబ్యూటర్సు, రాంగోపాల్ వీధి, విజయవాడ-1.

క్రానిల్ ఇంజను అమ్మకం

క్రానిల్ ఇంజను 22 & 24 హార్స్‌పవర్ గలది. "ఓ" టైపు ఇంజను హల్లరు చల్లరుకు పనికివచ్చేది. కండిషన్‌లోనున్నది. అమ్మకమవుతకు సిద్ధమవుగా వున్నది.

వెల రు. 6000/-

కొనదలచినవారు ఈదిగువవారితో సంప్రదించండి.

ఆచంట సూర్యచంద్రరావు,

ఎన్నాయగూడెం, కొవ్వూరు తాలూకా, పశ్చిమ గోదావరిజిల్లా.



సంపాదకవర్గం: కొడాలి నాగేశ్వరరావు (బాధ్యతలు) ఎలమంచి బలరామమూర్తి, తుమ్మల వెంకటరామయ్య. వివరాలకు విజ్ఞానకేంద్ర ప్రధాన కార్యాలయం. ప్రింటర్, పబ్లిషర్ కొడాలి నాగేశ్వరరావు. నవభారత ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ-1.